



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 356 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ మంగళవారం 27 ఆగస్టు 2024 పేజీలు : 12 వెల : 2/-





## గ్రామ, వార్డు సచివాలయాల

# ప్రక్షాళన

- నలుగురైదుగురికే పరిమితం చేసే చాన్సు
- మిగతా వారిని ఇతర శాఖల్లో సర్దేందుకు యత్నాలు
- తొలుత ఇరిగేషన్ ఏఈలుగా 660 మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లు!
- పంచాయతీరాజ్‌లోనూ ఇలాగే సర్దుబాటు
- గ్రామీణ తాగునీటి విభాగంలో కూడా..

*అనాలోచితంగా గ్రామ/వార్డు సచివాలయాలను ఏర్పాటుచేసి.. ఇబ్బడి ముబ్బడిగా కార్యదర్శులను నియమించిన జగన్ ప్రభుత్వం వారికి సక్రమమైన జాబ్‌చార్ట్ చూపించలేకపోయింది. దీంతో ఎక్కువ మంది ఉద్యోగులు పనుల్లేక సచివాలయాల్లో గోళ్లు గిల్లుకుంటూ కూర్చుంటున్నారు. వారిలో ఎక్కువ మంది ఉన్నత చదువులు చదివిన వారే. వారి సేవలను విస్తృతంగా వాడుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సచివాలయాల్లో అవసరానికి మించి ఉన్న సిబ్బందిని ఇతర శాఖల్లో సర్దుబాటు చేసే దిశగా టీడీపీ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది.*

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్:** గ్రామ/వార్డు సచివాలయాలను ప్రక్షాళన చేయాలని చంద్రబాబు ప్రభుత్వం భావిస్తోంది. వాటిలో **మిగతా 2లో..**

## పెద్ద పనిలో పవన్



ఏపీ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పెద్ద పనిలోనే ఉన్నారు అని అంటున్నారు. ఆయన చాలా సైలెంట్‌గా **మిగతా 2లో..**

# బీజేపీ లిస్టులో ట్విస్ట్ !



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** బీజేపీ నాయకత్వం జమ్ము కాశ్మీర్ ఎన్నికల పై తర్జన భర్జన పడుతోంది. ఈ సారి అక్కడ గెలుపు బీజేపీకి ప్రతిష్టాత్మకంగా మారుతోంది. 370 రద్దు తరువాత ఆ రాష్ట్రంలో బలం పెరిగిందని బీజేపీ అంచనా వేస్తోంది. పదేళ్ల కాలం తరువాత జరుగుతున్న ఎన్నికల్లో తమ సత్తా చాటాలని భావిస్తోంది. అందులో భాగంగా ఈ ఎన్నికల కోసం 44 మందితో జాబితా ప్రకటించిన బీజేపీ కొద్ది క్షణాల్లో ఆ జాబితాను ఉప సంహరించుకుంది. మార్పులతో కొత్త జాబితా ప్రకటిస్తామని వెల్లడించింది. జమ్ము కాశ్మీర్ లో ఎన్నికల్లో బీజేపీ ఆచి తూచి అడుగు వేస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ పొత్తులు ఖరారు చేసుకుంది. ఎలాగైనా బీజేపీని అడ్డుకోవాలని భావిస్తున్న హస్తం పార్టీ నేషనల్ కాన్ఫిరెన్స్ తో పొత్తుపైన ఒక నిర్ణయానికి వచ్చాయి. తమ ప్రతిపాదనలకు అంగీకరిస్తే కూటమికి సహరించే అంశం పరిశీలిస్తామని పీడీపీ ప్రకటించింది. ఈ సమయంలోనే బీజేపీ అలర్ట్ అయింది. బీజేపీ తమ పార్టీ నుంచి రామ్ మాధవ్, కిషన్ రెడ్డిలను ఎన్నికల ఇన్‌చార్జిలుగా ప్రకటించింది. పెళ్లి ఎప్పుడు చేసుకుంటావ్..రాహుల్ గాంధీని ప్రశ్నించిన యువతి..ఆన్సర్ అదిరిపోయింది వరుస సమావేశాల తరువాత బీజేపీ 44 అభ్యర్థులతో కూడిన తాజాగా తొలి జాబితాను విడుదల చేసింది. మూడు విడతలుగా జరిగిన సమావేశాల్లో ఖరారు చేసిన అభ్యర్థులతో బీజేపీ జాబితా విడుదల చేసింది. కానీ, లిస్టు ప్రకటన తరువాత పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో **మిగతా 2లో..**

## నాగార్జున ఎన్ కన్వెన్షన్

# కూల్చివేత ప్రకంపనలు!



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్**

హైదరాబాద్లో హైడ్రా అక్రమ నిర్మాణాలను కూల్చివేత రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఇక నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తర్వాత హైడ్రా పైన రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టి నెలకొంది. తెలంగాణాలో నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేత ప్రకంపనలు కనిపిస్తున్నాయి. ఇక హైడ్రా తరహాలో ప్రతి జిల్లాలోనూ అక్రమ నిర్మాణాలను కూల్చివేయడానికి వ్యవస్థలను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ పెద్ద ఎత్తున వినిపిస్తుంది. **వరంగల్ వాడ్రా.. కరీంనగర్ కాడ్రా :** నిన్నటికి నిన్న వరంగల్లో అక్రమ నిర్మాణాలకు కూల్చివేతకు వాడ్రాను ఏర్పాటు చేయాలని కొందరు భావిస్తే, కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా ఆ విషయాన్ని వెల్లడిస్తే, ఇక తాజాగా కాడ్రా ఏర్పాటు చేయాలని అక్రమ నిర్మాణాలను కూల్చివేసి చెరువులను పరిరక్షించాలని కరీంనగర్ ప్రజలు కోరుతున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులను కలిసి ఈ విషయంపై విజ్ఞప్తి చేయాలని కాంగ్రెస్ నేతల ం సైతం సన్నాహాలు మొదలుపెట్టారు. కరీంనగర్ లో చెరువుల కబ్జాలు గత ప్రభుత్వ **మిగతా 2లో..**

## విజయవాడలో 'మంకీ పాక్స్'

# కలకలం



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్**

విజయవాడలో మంకీ పాక్స్ కలకలం రేగింది. ఓ చిన్నారికి వ్యాధి లక్షణాలు ఉన్నట్లుగా అధికారులు అనుమానిస్తున్నారు. దుబాయి నుంచి వచ్చిన కుటుంబంలోని చిన్నారి **మిగతా 2లో..**

## మాజీ ముఖ్యమంత్రి జగన్‌లో

# మార్పొచ్చిందా?

**విశాఖలో పర్యటించి అచ్యుతాపురం బాధితులను ఆయన ఓదార్చారు**



తాజాగా జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ 11 మంది ఎమ్మెల్యేలతో సరిపెట్టుకున్నారు. ప్రధాన ప్రతిపక్ష హోదా కోసం ఫైట్ చేస్తున్నారు. ఇది వచ్చేనా..

**మిగతా 2లో..**

## భారీగా పడిపోయిన టమాటా ధరలు..! 2



## విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుపై


# భారీ ట్విస్ట్




**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్**

విశాఖ రైల్వే జోన్ ఏర్పాటులో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్ర విభజన సమయం నుంచి ఏపీకి రైల్వే జోన్ హామీ పెండింగ్ లో ఉంది. తాజాగా విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు పైన రైల్వే మంత్రి కీలక ప్రకటన చేసారు. కానీ, ఇప్పుడు విశాఖకు జోన్ ఇవ్వకుండానే ఒడిశాలోని రాయగడకు డివిజన్ ఏర్పాటుకు **మిగతా 2లో..**

# అన్నక్యాంటీన్‌కు సెల్ కాన్ సీఎండీ విరాళం



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోన్న అన్నక్యాంటీన్లకు విరాళం అందించేందుకు ప్రజలు, దాతలు విరివిగా ముందుకొస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి వ్యాపారవేత్త, సెల్ కాన్ సీఎండీ వై. గురుస్వామి నాయుడు రూ.26.25 లక్షలను అన్నక్యాంటీన్లకు విరాళంగా అందించారు. ఈ నెల 31వ తేదీన తన జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 100 అన్నక్యాంటీన్లలో భోజనం ఖర్చుకు ఆ మొత్తాన్ని ఖర్చు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. వేలమంది కడుపు నింపుతున్న ఈ కార్యక్రమంలో తన వంతుగా ఈ విరాళం ఇచ్చినట్లు గురుస్వామి నాయుడు తెలిపారు. పేదలకు రూ.5లకే అన్నం పెట్టాలనే **మిగతా 2లో..**

## 13 లక్షల కోట్లు

# అప్పులు ఉన్నాయి




**మంత్రి అచ్చెం నాయుడు**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

రాష్ట్రంలో ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఉన్నాయి. 13 లక్షల కోట్లు అప్పులు **మిగతా 2లో..**

## అన్నమయ్య జిల్లా సరిహద్దుల్లో

# ఘోర ప్రమాదం



అన్నమయ్య జిల్లా సరిహద్దుల్లో ఘోర ప్రమాదం జరిగింది. కారు కంటైనర్ లారీని ఢీకొనడంతో ఐదు గురు **మిగతా 2లో..**

# చెరువు కనిపించట్లేదు.. వెతికిపెట్టండి

**రంగారెడ్డి :** తుమ్మల చెరువు జాడ కనిపెట్టాలంటూ ఓ ఊరి గ్రామ ప్రజలు రంగారెడ్డి జిల్లా పహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు అందింది. మహేశ్వరం మండలం తుక్కుగూడలో 8 ఎకరాల్లో తుమ్మల చెరువు ఉండాలని, కబ్జా చేసి వెంచర్లు వేశారని గ్రామస్థులు ఫిర్యాదులో పేర్కొన్నారు. కబ్జాతో వర్షాకాలంలో పొలంలోని పంటలు మునుగుతున్నాయని పేర్కొన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల చుట్టూ తిరిగి తీవ్రంగా విసిగిపోయామని, పోలీసులైనా చెరువు ఆచూకీ వెతికిపెట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. మరోవైపు శేరిలింగంపల్లి మండలం రాయదుర్గం ఏరియాలోని ప్రభుత్వ భూముల్లో అక్రమ **మిగతా 2లో..**



## పౌరసరఫరాల శాఖ మంత్రి ఇలాకాలో

# రేషన్ మాఫియా



**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్**

ఉమ్మడి జిల్లాలో వైసీపీ హయాంలో పెద్దఎత్తున బియ్యం బ్లాక్ జరిగింది. అదే వరవడిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా అక్రమార్కులు కొనసాగిస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. కూటమి ప్రభుత్వం పేదల బియ్యం బ్లాక్ మార్కెట్‌ను పూర్తిగా నిరోధిస్తుందని ప్రజలు భావించారు. రెండు నెలలు గడిచినా బియ్యం బ్లాక్ మార్కె ట్‌ను కట్టడి చేయకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాకు చెందిన నాదెండ్ల మనోహర్ పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్నారు. అయన కాకినాడ పోర్టులో తనిఖీలు నిర్వహించి వేలాది టన్నుల బియ్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. ఇదే తరహాలో ఉమ్మడి జిల్లాలో రేషన్ మాఫియాకు అడ్డుకట్ట వేయాలని బ్లాక్ మార్కెట్‌ను కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు. నరసరావుపేటలో 50 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం నరసరావుపేట లో 50 బస్తాల రేషన్ బియ్యం నిల్వలను రూరల్ పోలీసులు శుక్రవారం రాత్రి స్వాధీనం చేసు కున్నారు. రేషన్ బియ్యం ఇక్కడి వ్యాపా రులకు కాకుండా ప్రకాశం జిల్లాకు తర లిస్తున్నారన్న సమాచారంతో ఇక్కడి కొంద రు ఓపార్టీ కార్యకర్తలు వినుకొండ **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## గ్రామ, వార్డు సచివాలయాల

అవసరం ఉన్నంత వరకే సిబ్బందిని ఉంచి వారి సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని యోచిస్తోంది. మిగతావారిని ఇతర శాఖల్లో సర్దుబాటు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ముందుగా గ్రామ సచివాలయాల్లోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఇరిగేషన్ శాఖలో ఏఈలుగా సర్దుబాటు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇలా 660 మందిని ఏఈలుగా తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్‌కి ఆదేశాలిచ్చినట్లు తెలిసింది. మిగతా శాఖ ల్లోనూ ఇదే విధంగా సర్దుబాటు చేసి.. పనిలేకుండా ఉన్న గ్రామ సచివాలయాల సిబ్బంది సేవలను సద్వినియోగం చేసుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా 15 వేల గ్రామ/వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 1,34,000 మంది సిబ్బందికి గాను ప్రస్తుతం 1,26,000 మంది ఉన్నారు. సగటున 8 మందికి పైబడి ఉన్నారు. చాలా సచివాలయాల్లో 10 నుంచి 14 మంది వరకు ఉన్నారు. వీరిలో నలుగురైదుగురిని మాత్రమే సచివాలయాల్లో ఉంచి మిగతా సిబ్బందిని ఆయా శాఖల్లో సర్దుబాటు చేసుకోవడం ద్వారా ఉద్యోగుల కొరతను నివారించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ఇరిగేషన్‌తో పాటు పంచాయతీరాజ్, గ్రామీణ తాగునీటి పథకం విభాగాల్లో ఏఈల కొరత ఉంది. ఆయా మండలాల్లో ఈ ఉద్యోగాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో భర్తీ చేయడం ద్వారా సిబ్బంది కొరతను అధిగమించాలని యోచిస్తోంది.

**లోపాలపుట్ట :** గ్రామ/వార్డు సచివాలయాల వ్యవస్థలో లోపాలపై ఢిల్లీకి చెందిన 'సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్' సంస్థ జగన్ ప్రభుత్వ హయాంలోనే అధ్యయనం చేసింది. దీనిని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పింది. బలోపేతానికి తీసుకోవలసిన చర్యలనూ సూచించింది. అయితే దాని నివేదిక అప్పటి ప్రభుత్వ పెద్దల మనోభావాలకు వ్యతిరేకంగా ఉందనే ఉద్దేశంతో అధికారులు దానికి బహిర్గతం చేయడానికి సాహసించలేదు. గ్రామ/వార్డు సచివాలయాల్లో చెప్పుకోదగిన రీతిలో సేవలు అందడం లేదు. పనిభారం పెద్దగా లేదని 'రీసెర్చ్' సంస్థ అధ్యయన నివేదిక పేర్కొంది. '2022 నవంబరు-2023 మే నెల నడుమ 37 శాతం గ్రామ సచివాలయాలు, 39.3న్న వార్డు సచివాలయాలు నెలకు కేవలం 5 శాతం లోపే సేవలు అందించాయి. గ్రామ సచివాలయాల్లో క్షేత్రస్థాయి పనులు కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ... పట్టణాల్లో చాలా తక్కువ. గ్రామ సచివాలయాలు గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేకంగా పనిచేయాలి. కొన్ని సెమీఅర్బన్ ప్రాంతాలను గ్రామీణ ప్రాంతాలుగా, ఇతర ప్రాంతాలను పట్టణ ప్రాంతాలుగా పంచుకోవాలి. సెమీ అర్బన్ ప్రాంతాలన్నీ గ్రామీణ, పట్టణ అవసరాలను కలిగి ఉంటాయి. వ్యవసాయం, ఉద్యానవనం, పట్టణ స్థాయి మౌలిక వసతుల ప్రణాళికలు రూపొందించాల్సి ఉంటుంది. గ్రామ సచివాలయాల్లో ప్రత్యేకంగా జీవనోపాధి అంశాలు, వ్యవసాయం, పశు సంవర్ధకం, తదితర మానవ వనరులున్నాయి. కానీ వార్డు సచివాలయాల్లో లేవు. ఎనర్జీ కార్యదర్శులు రెండు సచివాలయాల్లోనూ ఉన్నారు. భద్రత దృష్ట్యా విద్యుత్ శాఖ ఉద్యోగులతో కలిసి టీమ్ వర్క్ చేస్తున్నారు. ఇక గ్రామ సచివాలయాలు గ్రామ పంచాయతీలకు సమాంతర వ్యవస్థలుగా మారాయి. వీటి మధ్య సంబంధాల్లో స్పష్టత లేదు. గ్రామ సచివాలయాల్లోని కార్యదర్శులు పలు శాఖల ఆదేశాలతో పనిచేస్తున్నారు. ఇదే పరిస్థితి వార్డు సచివాలయాల్లోనూ నెలకొంది. వాటిలోని కార్యదర్శులు ఎక్కువగా మున్సిపల్ శాఖతో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. స్థానికంగా ప్రజల అవసరాలను పరిష్కరించడం కన్నా ఆయా శాఖలు, మున్సిపల్ శాఖకు వారు జవాబుదారీగా ఉండాల్సి వస్తోంది. దీంతో గ్రామ/వార్డు సచివాలయాలు సామాజిక లక్ష్యాలను సాధించే శాఖలుగా కాకుండా పలు శాఖలకు అవుట్‌పోస్టులుగా ఉన్నాయి. ఏఎన్ఎం, రెవెన్యూ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు గతంలోనూ ఉన్నారు. సచివాలయాల ఏర్పాటుతో వారి సంఖ్య పెరిగింది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఈ సంఖ్య భారీగా పెరిగింది. వార్డు సచివాలయాల్లో రెవెన్యూ అధికారులకు పెద్దగా పనిలేదు. శానిటేషన్ కార్యదర్శులు పదే పదే పలు కార్యక్రమాలు తిరిగి చేపడుతున్నారు. కొంత మంది టౌన్‌ప్లానింగ్-రెగ్యులేటరీ కార్యదర్శులకు పని పరిమితంగానే ఉంది. కొంత మంది కార్యదర్శులకు విస్తృతమైన బాధ్యతలు పెట్టగా.. కొంత మందిని కొన్ని పథకాలకే పరిమితం చేశారు. శాఖాపరమైన నిబంధనల ప్రకారం ప్రాక్టికల్‌గా కొన్ని పరిమితమైన విధులు మాత్రమే వారు చేపడుతున్నారు. సచివాలయాల కార్యదర్శులు సామాజిక చైతన్యం కల్పించడంలో కీలక భూమిక పోషించడం లేదు. వారికి నిర్ణయాత్మక అధికారాలు లేకపోవడంతో పౌరుల అవసరాలకు సంబంధించి తక్షణమే స్పందించలేని పరిస్థితి నెలకొంది. వార్డు సచివాలయాల్లో పనిచేసే రెవెన్యూ కార్యదర్శులు, టౌన్‌ప్లానింగ్-రెగ్యులేషన్, శానిటేషన్ కార్యదర్శులను తగ్గించాలి. సెమీ అర్బన్ ప్రాంతాల్లో సిబ్బందిని పెంచుకోవాలి. విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సామాజిక అవసరాలకు అనుగుణంగా కార్యదర్శుల పాత్ర ఉండాలి' అని సూచనలు చేసింది. వీటిని పరిగణనలోకి తీసుకున్న కొత్త ప్రభుత్వం ప్రక్షాళనకు శ్రీకారం చుడుతోంది.

## పెద్ద పనిలో పవన్

తన పని తాను కానిచ్చేస్తున్నారు అని అంటున్నారు. పవన్ ఉప ముఖ్యమంత్రిగా లో ప్రొఫైల్ మెయింటెయిన్ చేస్తున్నారు. మామూలుగా అయితే పవన్ చేతిలో అధికారం పడగానే ఆర్భాటం చేస్తారు అని అంతా ఊహించారు. కానీ దానిని భిన్నంగా ఆయన సాదా సీదాగానే ఉంటున్నారు. ఎక్కువగా తన శాఖ విషయంలో అధ్యయనం చేస్తున్నారు. అంతే కాదు కూటమి ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్నారు. ఎక్కడా జనసేన టీడీపీల మధ్య పొరపొచ్చాలు లేకుండా చూసుకుంటున్నారు. జనసేనకు ఇచ్చిన మూడు కేబినెట్ పోర్టు ఫోలియోలలో వారంతా తమ విధులను పూర్తిగా నెరవేర్చేందుకు చూస్తున్నారు. అలాగే గెలిచిన 21 మంది ఎమ్మెల్యేలు ప్రజా సమస్యల మీదనే ఫోకస్ పెట్టాలని పవన్ ఆదేశాలు జారీ చేశారు. ఇక పవన్ తాను తీసుకున్న అయిదు కీలకమైన శాఖలను పూర్తి ఇష్టంతోనే దగ్గర పెట్టుకున్నారు. వాటిలో ఏమాత్రం అయినా మంచి చేసి జనాలకు చూపించాలని తపన పడుతున్నారు. పంచాయతీ శాఖలో ఇటీవల ఏకంగా 13 వేలకు పైగా గ్రామ సభలను ఒకే రోజు నిర్వహించి పవన్ ఒక రికార్డు క్రియేట్ చేశారు. అలాగే పర్యావరణం విషయంలోనూ అటవీ శాఖ విషయంలోనూ ఆయన సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. మరో వైపు చూస్తే సినిమాటోగ్రఫీ శాఖ కూడా జనసేన వద్దనే ఉంది. దానికి మంత్రి కందుల దుర్గేష్ చూస్తున్నారు. అయితే టాలీవుడ్ లో టాప్ హీరోగా పవన్ ఈ శాఖ మీద తనదైన ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తున్నారు. విభజన తరువాత ఏపీకి సినీ పరిశ్రమ తరలివస్తుందని అనుకున్నారు. ఇక టాలీవుడ్ లో కొంత భాగం వచ్చినా ఓకే అనుకున్నారు. ఇపుడు ఏపీలో షూటింగ్ జరిగినా కొంత మేలు అని భావిస్తున్నారు. దాంతో ఆ బాధ్యతను పవన్ తీసుకున్నారు అని అంటున్నారు. ఈ మేరకు ఆయన సినీ పెద్దలతో కూడా మాట్లాడుతున్నారని అంటున్నారు. ఇటీవల సినీ ప్రముఖులు విజయవాడకి వెళ్ళి పవన్ తో భేటీ అయిన విషయం తెలిసిందే. అలా వారికి ఉపయోగపడేలా ఏపీకి కూడా లాభం చేకూర్చేలా కూడా చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో టాలీవుడ్ లో ఏపీలో షూటింగులు చేసుకోవాలంటే ప్రభుత్వమే అవసరం అయిన సదుపాయాలను కల్పించి ఇవ్వాలని కూడా ఆలోచిస్తోంది. వంద ఎకరాలలో బ్రహ్మాండమైన సినీ స్టూడియో కూడా నిర్మించడానికి చంద్రబాబు పవన్ ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. ఆ స్టూడియోని ఉమ్మడి క్రిష్ణా జిల్లాలోని నందిగామ అసెంబ్లీ నియోజకవర్గంలోని కంచికచర్లలో ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి చూస్తున్నారు అని అంటున్నారు. ఇక్కడ ప్రభుత్వం స్టూడియోను నిర్మిస్తే హైదరాబాద్ నుంచి కేవలం నాలుగు గంటల వ్యవధిలో చేరుకుని షూటింగులు చేసుకునే వెసులుబాటు ఉంటుందని ఆలోచిస్తున్నారుట. అంతే కాదు ఈ ప్లేస్ గన్నవరం విమానాశ్రయానికి కేవలం నలభై కిలోమీటర్ల దూరంలో ఉండడం కూడా అనుకూలంగా ఉంది అని అంటున్నారు. అలా ఎయిర్ పోర్టు తో పాటు విజయవాడ రైల్వే స్టేషన్ కి అమరావతి రాజధానికి దగ్గరలో ప్రభుత్వమే స్టూడియో నిర్మించడానికి ఈ ప్లేస్ ని ఎంపిక చేసుకుందని అంటున్నారు. ఇక మరోసారి పవన్ కళ్యాణ్ సినీ పెద్దలతో సమావేశం జరిపిన మీదట ఈ స్థలం విషయంలో ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుంది అని అంటున్నారు. ఏపీలో కూడా టాలీవుడ్ లో పనిచేయడానికి ఆసక్తి కలిగిన వారికి మరో ఆల్టర్నేషన్ గా ఉంటుంది అని అంటున్నారు. సో పవన్ పెద్ద పని కనుక విజయవంతం అయితే ఆయనతో పాటు చంద్రబాబుకు టీడీపీ కూటమికి మంచి పేరు వస్తుందని అంటున్నారు.

## బీజేపీ లిస్టులో ట్విస్ట్ !

క్షణాల వ్యవధిలోనే ఆ జాబితాను విత్ డ్రా చేసుకుంటున్నట్లు పార్టీ ప్రకటించింది. మార్పులతో త్వరలోనే జాబితాను ప్రకటిస్తామని వెల్లడించింది. ఈ జాబితాలో మాజీ ఉపముఖ్యమంత్రి నిర్మల్‌సింగ్‌కు టికెట్ దక్కలేదు. కొన్ని స్థానాల్లో అభ్యర్థుల మార్పు ఖాయంగా కనిపిస్తోంది. మొత్తం 90 స్థానాలున్న జమ్ముకశ్మీర్ అసెంబ్లీకి కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. మూడు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. మొదటి దశ పోలింగ్ సెప్టెంబర్ 18న, మిగతా రెండు రౌండ్లు సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న జరగనున్నాయి. ఆగస్టు 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. అటు ఆప్ సైతం తమ పార్టీ పోటీ చేసే స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేస్తోంది. దీంతో, కాంగ్రెస్ తో పొత్తుల అంశం క్లారిటీ వచ్చిన తరువాత రాష్ట్రంలో ఎన్నికల్లో ఎవరు ఎవరితో తల బడతారనేది స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది.

## కూల్చివేత ప్రకంపనలు!

హయంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చెరువులు, కుంటలు కబ్జాలకు గురయ్యాయి. కరీంనగర్ శివారులో పాతికేళ్ల క్రితం పదుల సంఖ్యలో చెరువులు కుంటలు ఉండేవి. అయితే ఎల్ ఎం డి రిజర్వాయర్ ఫుల్ ట్యాంక్ లెవెల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు పెద్ద ఎత్తున జరిగాయి.

గత ప్రభుత్వ హయాంలో జోరుగా ఆక్రమణలు

గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున భూ ఆక్రమణలు జరిగాయని ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన పాలకులు నాయకులే దగ్గరుండి మరీ ప్రభుత్వ భూముల కబ్జాలో ప్రధాన పాత్ర పోషించారని విమర్శలు ఉన్నాయి. పేదల భూములను సైతం కబ్జా చేసి జలగల్లాగా పట్టిపీడించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆక్రమణల విషయంలో చాలా సీరియస్ గా నిర్ణయం తీసుకుని ప్రభుత్వ భూముల పరిరక్షణకు హైదరాబాద్లో హైడ్రాతో రంగంలోకి దిగడంతో కరీంనగర్ లో కూడా అటువంటి ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తే బాగుంటుందని కరీంనగర్ వాసులు, కొందరు కాంగ్రెస్ పార్టీ నేతలు కోరుతున్నారు. త్వరలోనే కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి మేరకు విజ్ఞప్తి చేస్తామని అంటున్నారు. హైడ్రా కూల్చివేతలపర్వంతో ప్రజల ఆలోచన ఇలా అక్రమ నిర్మాణాలు భూకబ్జాలపై ఉక్కు పాదం మోపి ప్రభుత్వ భూములను చెరువులను కాపాడుతామని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న ప్రస్తుత హైడ్రా కూల్చివేతలపర్వం రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలలో నిర్వహిస్తే బాగుంటుందని భావిస్తున్నారు. కరీంనగర్లో కాడ్రా ఏర్పాటు చేసి భూ అక్రమార్కుల భరతం పట్టాలని కోరుతున్నారు.

## కలకలం

శరీరంపై దద్దుర్లు రావడంతో మంకీ పాక్స్ కేసుగా వైద్యులు భావిస్తున్నారు. విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రిలో చిన్నారికి చికిత్స చేస్తున్నారు. కుటుంబం మొత్తాన్ని అధికారులు ఐసోలేషన్‌లో ఉంచారు. చిన్నారి నమూనాలను సేకరించి పుణె ల్యాబ్‌కు పంపించారు.

## మార్పొచ్చిందా?

లేదా.. అనేది తర్వాత తెలుస్తుంది. అయితే.. ఇప్పటికిప్పుడు ఆయన కీలక కార్యక్రమానికి రెడీ అయ్యారు. అదే.. ప్రజలతో మమేకం కావడం.. కార్యకర్తల కు కనిపించడం.. వారి సమస్యలు పరిష్కరించే ప్రయత్నాలు చేయడం. తాజాగా విశాఖలో పర్యటించి అచ్యుతాపురం బాధితులను ఆయన ఓదార్చారు. ఈ సమయంలో కొందరు మీరు ప్రజల్లోకి రావాలని కోరారు. ఔను.. నిజం., దీనికి సంబంధించి వార్తలు కూడా వచ్చాయి. ఈ పరిణామాలతో జగన్ ప్రజలను కలుసుకునేందుకు తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రజలు, పార్టీ కార్యకర్తలు ప్రవేశించేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని తాజాగా ఆదేశించినట్టు తెలిసింది. పార్టీ వర్గాలు కూడా ఇదే మాట చెబుతున్నాయి. ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని ఊహించని జగన్.. తనంతటివాడు లేడన్నట్టుగా వ్యవహరించారు. తను తప్ప.. ప్రజలకు దిక్కులేదని.. అనుకున్నారు. తనను గెలిపించి తీరుతారని కూడా లెక్కలు వేసుకున్నారు. కానీ, తీర్పు భిన్నంగా వచ్చింది. అప్పట్లో ప్రజలకు చేరువకావాలి. .పార్టీ కేడర్‌ను పట్టించుకోవాలని.. చాలా మంది నాయకులు చెప్పుకొచ్చా రు. కానీ, జగన్‌కు వినిపించలేదు. తొలి ఏడాది అంటే.. 2019లో ఏదో కొన్ని రోజుల పాటు.. పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించినా.. తర్వాత.. దానిని పూర్తిగా మరిచిపోయారు. అంతేకాదు.. ప్రజలకు అన్నీ మేళ్లే చేస్తున్నాం.. ఇక, వారికి సమస్యలు ఏముంటాయని కూడా గడుసు వ్యాఖ్యలు చేసిన విషయం కూడా గుర్తుండే ఉంటుంది. మరోవైపు ప్రజలకు-వలంటీర్లకు మధ్య బంధాన్ని పెంచారు. చివరకు అది ఎదురు దెబ్బకొట్టింది. దీంతో ఇప్పుడు అసలు వాస్తవం తెలిసింది. దీనికి తోడు.. తాజాగా ప్రజలు కూడా మీరు ప్రజల్లోకి రావాలని కోరుకున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇక, నుంచి ఆదివారం మినహా మిగిలిన ఆరు రోజుల పాటు తాడేపల్లి లోని పార్టీ కార్యాలయంలో జగన్ ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు. దీనికి సంబంధించి ఒకే సారి 100 మంది కూర్చునేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్నారు.

## సెల్ కాన్ సీఎండీ విరాళం

మంచి ఉద్దేశంతో ప్రారంభించిన అన్నక్యాంటీన్ల నిర్వహణలో భాగస్వాములయ్యేందుకు వివిధ వర్గాల ప్రజలు, వ్యాపారులు ముందుకు రావడం అభినందనీయమని సీఎం అన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా అన్నక్యాంటీన్లలో ఒక రోజు భోజనానికి అయ్యే ఖర్చును విరాళంగా ఇచ్చిన గురుస్వామి నాయుడుని సీఎం చంద్రబాబు అభినందించారు. పేదల కడుపు నింపే ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు ఎవరైనా తమకు తోచిన స్థాయిలో విరాళం అందించవచ్చని సీఎం అన్నారు.

## విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుపై

వేగంగా అడుగులు పడుతున్నాయి. దీంతో వాల్తేరు డివిజన్ రద్దు ఖాయంగా కనిపిస్తోంది. ఇదే ఇప్పుడు కొత్త రైల్వే జోన్ ఏర్పాటులో కీలక మలుపుగా మారింది. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు పైన ఎప్పటికప్పుడు కేంద్రం సానుకూలంగా స్పందిస్తూ వస్తోంది. 2020-21 బడ్జెట్‌లోనే జోన్ కార్యాలయం నిర్మాణానికి నిధులు కేటాయించారు. అయితే జోనల్ కార్యాలయం నిర్మాణానికి అవసరమైన భూములు ఏపీలో గత ప్రభుత్వం ఇవ్వడం లేదని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ గతంలో అనేకసార్లు ఆరోపించారు. తాజాగా జోన్ సమస్యలు పరిష్కారం అయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఇటీవల తెలిపారు. తాజాగా రైల్వే శాఖ విశాఖలో రైల్వేజోన్ ఏర్పాటు చేయకుండానే ఒడిశాలోని రాయగడ డివిజన్ పనులు ముమ్మరం చేస్తోంది.

**రాయగడ డివిజన్ :** తూర్పు కోస్తా రైల్వే కొత్తగా ఏర్పాటు చేయబోయే రాయగడ డివిజన్ కోసం రాయగడలో డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయం, సిబ్బందికి క్వార్టర్లు, సర్వీసు భవనం నిర్మించడానికి టెండర్లను ఆహ్వానించింది. ఈ నిర్ణయం ఉత్తరాంధ్ర వాసుల్లో కొత్త సందేహాలకు కారణంగా నిలుస్తోంది.విశాఖలో కొత్త రైల్వే జోన్ ఏర్పాటు చేస్తే వాల్తేరు డివిజన్‌లో ఉన్న కొన్ని ప్రాంతాలను తీసేసి, అటు ఒడిశాలోని మరికొన్ని ప్రాంతాలను కలిపి కొత్తగా రాయగడ డివిజన్ ఏర్పాటు చేయాలనేది ఓ ప్రతిపాదన. కొత్త డివిజన్ ఏర్పాటు చేసినట్టు అధికారికంగా ఎటువంటి ప్రకటనా చేయలేదు.

**వాల్తేరు రద్దు దిశగా :** తాజాగా రాయగడలో డీఆర్ఎం కార్యాలయ సముదాయం నిర్మాణానికి సెప్టెంబరు 24లోగా టెండర్లు సమర్పించాలని ప్రకటించారు. అంటే రాయగడ డివిజన్ ఏర్పాటు, వాల్తేరు డివిజన్‌లో కొన్ని ప్రాంతాలను అందులో కలపడం ఖాయమని తేలి పోయింది. అయితే వాల్తేరు డివిజన్‌తో కూడిన జోన్ కావాలని విశాఖ ప్రాంత ప్రజలు కోరు కుంటున్నారు. ఏపీకి చెందిన ఎంపీలు సైతం ఇదే ప్రతిపాదన పైన ఢిల్లీ పెద్దలతో చర్చిం చారు. ఒడిశాకు సంబంధించిన ప్రతిపాదనలను వేగంగా కార్యరూపంలోకి తెస్తున్న రైల్వే పెద్దలు విశాఖ జోన్ విషయంలో లేకపోవటం కొత్త సందేహాలకు కారణం అవుతోంది.

## అప్పులు ఉన్నాయి

ఉన్నాయి అని మంత్రి అచ్చెం నాయుడు తెలిపారు. ఏ మంత్రి, ఏ శాఖను రివ్యూ చేసిన ఎక్కడా అప్పులు తప్ప ఆదాయం కనిపించడంలేదు. కానీ ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఇబ్బందులు ఉన్న ఒకొక్క హామీని నెరవేరుస్తాం. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా పెంచిన పింఛన్లు అందించాం. రాష్ట్రంలో మరో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభానికి అంచనా వేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో శ్రేయోభిలాషులు, ఎన్ఆర్ఐ సోదరులు ఇచ్చిన డబ్బులతో అన్న క్యాంటీన్ నడిపాం. క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి ప్రజలు సమస్యలు తెలుసుకుంటున్నాను. ఛాలెంజింగ్ గా ఉన్న కార్యక్రమాలు చిత్తశుద్ధితో నిర్వహిస్తాను. ప్రజలు మెచ్చే నాయకుడిగా నేను పనిచేసి చూపిస్తాను. అధికారులు బదిలీలు పార్దర్శకంగా జరుగుతాయి. అటెండర్ నుండి ఉన్నతాధికారి వరకు బదిలీలు కోసం ఒక్క పైసా ఇచ్చినా తీసుకున్న చర్యలు తీసుకుంటాము. బదిలీల కోసం పైరవీలుకు ప్రోత్సహించవద్దు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు గౌరవాన్ని పెంచే విధంగా పని చేస్తాను. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంశంపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు మంత్రి అచ్చెం నాయుడు.

## భారీగా పడిపోయిన టమాటా ధరలు..!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** నెల క్రితం వరకు రూ.50 నుంచి రూ.60 పలికిన కిలో టమాటా ధర ఇప్పుడు భారీగా పడిపోయింది. 15 రోజల క్రితం వరకు కిలో టమాట రూ.25 నుంచి 30 ఉండగా.. తాజాగా కిలో టమాటా రూ.10 నుంచి రూ.15 పలుకుతోంది. ఇక టమాటా రైతులకు కిలోకు రూ.5 మాత్రమే పడుతోంది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏపీలోని పత్తికొండ మార్కెట్లో కిలో ధర రూ.5 పలికింది. దీంతో రైతులకు రవాణా ఖర్చులు కూడా రావడం లేదు. మొన్నటి వరకు ధర ఎక్కువ ఉండడంతో రైతులు టమాటా సాగు చేశారు. తీరా పంట చేతికొచ్చే సమయానికి ధరలు పడిపోవడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం కూడా కిలో రూ.150 పలికిన టమాటా ధర ఆ తర్వాత క్రమంగా తగ్గి భారీగా పడిపోయింది. మరోవైపు ఉల్లి ధరలు వేగంగా పెరుగుతోన్నాయి. కిలో ఉల్లి రూ.70 నుంచి రూ.80 వరకు పలుకుతోంది. దీంతో సామాన్యులు ఉల్లి కొనడానికి వెనుకాడుతున్నారు. రష్యాలో పెను విధ్వంసం: న్యూయార్క్ అల్‌ఖైదా తరహా అటాక్: భయానకం రాష్ట్రంలో ఉల్లి సాగు భారీగా తగ్గింది. ఇక అటు పక్క రాష్ట్రంలో ఏపీలోని కర్నూలు జిల్లాలో కూడా ఉల్లి సాగు తగ్గింది. దీంతో డిమాండ్ కు సరిపడ ఉల్లి లేకపోవడంతో ధరలు భారీగా పెరుగుతోన్నాయి. మహారాష్ట్రలో కూడా కూడా ఉల్లి దిగుబడి తగ్గడంతో ధరలు పెరిగినట్లు చెబుతున్నారు. వచ్చే రోజుల్లో ఉల్లి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. దేశంలో ఉల్లి ధరలు తగ్గాలంటే.. ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు విధించాలంటున్నారు. అలాగే కేంద్ర వద్ద ఉన్న బఫర్ స్టాక్ ను కూడా విడుదల చేయాలని కోరుతున్నారు. గతంలో ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు ఉండేవి. ఆంక్షలతో దేశీయంగా ఉల్లి ధరలు భారీగా తగ్గాయి. దీంతో ఉల్లి ఎక్కువగా పండించే మహారాష్ట్ర రైతులు ఉల్లి ఎగుమతులకు అనుమతి ఇవ్వాలని కోరారు. దీంతో కేంద్రం ఉల్లి ఎగుమతులపై ఆంక్షలను సడలించింది. అయితే త్వరలో మహారాష్ట్రలో ఎన్నికలు ఉన్నందున ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు విధించకపోవచ్చని తెలుస్తోంది. అయితే బఫర్ స్టాక్ విడుదల చేసే అవకాశం ఉంది.

## ఘోర ప్రమాదం

వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది.గువ్వల చెరువు ఘాట్ సమీపంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కాగా.. కారు కడప నుండి రాయచోటికి వెళ్తున్న సమయంలో కంటైనర్ ను ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. అయితే.. ఈ ఘటనలో కారు లారీని ఢీకొట్టడంతో లోయలో పడింది. దీని బట్టి అర్థం చేసుకోవచ్చు.. కారు ఎంతటి వేగంలో ఉన్నదని. ఇదిలా ఉంటే.. లారీని ఢీకొట్టిన కారు.. నుజ్జునుజ్జు అయింది. మరోవైపు ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ కూడా మృతి చెందాడు. కాగా.. క్లీనర్ పరిస్థితి విషమంగా ఉంది. కారులో ప్రయాణిస్తున్న మృతులంతా చక్రాయపేట మండలం చెందిన వారిగా ప్రాథమికంగా గుర్తించారు. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు.

## చెరువు కనిపించట్లేదు..

నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. రాయదుర్గం సర్వే నెంబర్ 3, 4, 5 మొత్తం ప్రభుత్వం స్థలం ఉంది. అందులో అక్రమంగా కొందరు శాశ్వత నిర్మాణాలు నిర్మించారు. వీటిపై హైడ్రాకు ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో హైడ్రా అధికారులు అక్కడికి వెళ్లి ఇళ్లను నేలమట్టం చేశారు. ఈ క్రమంలో స్థానికులకు, అధికారులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కాగా హైడ్రా ఇప్పటి వరకు 18 చోట్ల చెరువులు, పార్కు స్థలాల్లోని అక్రమ నిర్మాణాలను కూల్చేవేసి%% దాదాపు 43.94 ఎకరాలు చెరువు భూములను స్వాధీనం చేసుకుంది.

## రేషన్ మాఫియా

రోడ్డులో రాత్రి 10 గంటల సమయంలో కాపుకాసి బియ్యం తరలిస్తున్న ఆటోను అడ్డుకున్నారు. ఈ మేరకు సదరు వ్యక్తులు రూరల్ పోలీసులకు సమా చారం ఇచ్చారు. రూరల్ పోలీసులు బియ్యం నిల్వ ఉన్న ఆటోను పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అధికారులపై అధికార పార్టీ ఒత్తిళ్లు..! : బియ్యం అక్రమ వ్యాపారం, బియ్యం రీసైక్లింగ్ జరిగే మిల్లులు వీటి చిరునామాలతో సహా సమాచారం ఉన్నా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడరు. కొందరు అధికారులు అక్రమార్కులకు సహకరిస్తున్నా కొందరు అధికారులు బియ్యం బ్లాక్ మార్కెట్‌పై స్పందించి తనిఖీలు నిర్వహించినా చర్యలు తీసుకొనే పరిస్థితి లేదని వారు వాపోతున్నారు. వీరిపై అధికార పార్టీ ఒత్తిడి ఉండటం జగమెరిగిన సత్యమే. బ్లాక్ మార్కెట్ చేస్తోంది అధికార పార్టీకి చెందిన వ్యక్తులు కావడంతో చర్యలు తీసు కోవాల్సిన అధికారులు మిన్నకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఇటీవల పల్నాడు జిల్లా లోని ఒక నియోజకవర్గంలో రెండు ముఠాలుగా నేతలు విడిపోయి బియ్యం వ్యాపారం నిర్వ హించారు. ఒక ముఠాకు సంబంధించి బియ్యం నిల్వ చేసిన మిల్లుపై మరో ముఠా విజిలెన్స్ అధికారుల చేత దాడులు చేయించింది. అయినా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. తనిఖీలకు వచ్చిన అధికారులు మిల్లులో బియ్యం నిల్వలు లేవని వెల్లడించడం గమనార్హం.

బియ్యం బ్లాక్ మార్కెట్ ఇలా..!

కార్డు దారుల నుంచి డీలర్లు కిలో రూ 8 నుంచి రూ 10 వరకు కొను గోలు చేస్తున్నారు. వీరి వద్ద నుంచి మండల, నియోజకవర్గ స్థాయి అక్ర మార్కులు డీలర్ల వద్ద కిలో రూ 13 నుంచి రూ 16 వరకు కొనుగోలు చేస్తేన్నారు. మండలాల వారీగా స్టాక్ పాయింట్‌లు ఏర్పాటు చేసుకొని రాత్రి వేళ్లలో అక్రమార్కులు ఆటోలు వంటి చిన్న వాహనాల్లో డీలర్లు నుంచి బియ్యం సేకరిస్తున్నారు. ఇలా నిల్వలను స్టాక్ పాయింట్‌కు తరలిస్తున్నారు. కొన్ని చోట్ల మిల్లులను లీజుకు తీసుకొని సేకరించిన బియ్యంకు ఒక పట్టు పాలీష్ వేసి గోతాలు మారుస్తున్నారు. 25, 50 కేజీల ప్యాకింగ్ చేస్తున్నారు. నియోజకవర్గ స్థాయి వ్యాపారుల నుంచి టోకు వ్యాపారి బియ్యం కోనుగోలు చేస్తున్నారు. టోకు వ్యాపారి కిలో బియ్యం రూ 28 కోనుగోలు చేస్తున్నాడు. డీలర్ నుంచి టోకు వ్యాపారి వరకు బియ్యం నెలవారీగా కొనుగోళ్లు జరగుతున్నాయి. అక్రమార్కులు పోటీ పడ్డ చోట డీలర్లకు రేటు ఎక్కువుగా లభిస్తున్నట్టు తెలిసింది.

బియ్యం డాన్.. గుంటూరు ప్రసాద్..!?

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా టోకుగా బియ్యం కొనే వ్యక్తి గుంటూరుకు చెందిన ప్రసాద్‌గా తెలుస్తోంది. ఇతనికి అక్రమార్కులు బియ్యం డాన్... గుంటూరు ప్రసాద్‌గా పిలుచుకుంటారు. ఈ వ్యక్తి నియోజకవర్గాల వారీగా అక్రమార్కుల వద్ద నుం చి బియ్యం కిలోకు రూ. 28 చెల్లించి కొనుగోలు చేస్తున్నట్టు చెబుతున్నారు. ఇతని కింద చాలా నియోజకవర్గాలు ఉన్నట్టు తెలిసింది. సత్తెనపల్లి మండలం కొమెర పూడి, పేరేచర్లలో సదరు వ్యాపారి స్టాక్ పాయింట్‌లు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా సేకరించిన బియ్యం నిల్వలను ఆయా స్టాక్ పాయింట్‌ల నుంచి గుజరాత్‌కు తరలిస్తున్నట్లు ప్రచారం. వైసీపీ పాలనలోనూ ఈ ప్రసాద్ ఐదేళ్లు బ్లాక్ మార్కెట్ నిర్వహించాడని, అతనే ఇప్పుడు కూడా కొనసాగుతున్నట్టు చెబుతున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా బియ్యం బ్లాక్ మార్కెట్ చేసిన వ్యాపారులనే కొందరు నేతలు కొనసాగిస్తుండటాన్ని అధికార పార్టీలో కొందరు నేతలు జీర్ణించు కోలేక పోతున్నారు. మండలాలు.. నియోజక వర్గాల వారీగా బియ్యం బ్లాక్ మార్కెట్ చేసుకొనే అవకాశాన్ని కొందరు వ్యాపారులకు నాయకులు కట్టబెట్టినట్టు టీడీపీ వర్గాలే ప్రచారం చేస్తున్నాయి.

నేతలకు, అధికారులకు ముడుపులు..!

బియ్యం అక్రమ వ్యాపారంలో ఉమ్మడి జిల్లాలో కొన్ని నియోజకవర్గాలు మినహా చాలా చోట్ల అ?ధికార పార్టీ నేత లు అక్రమార్కుల నుంచి ముడుపులు తీసుకుంటున్నట్టు పార్టీ వర్గాలే ప్రచారం చేస్తున్నాయి. ఒక చోట బియ్యం అక్రమ వ్యాపారం నిర్వహణకు నెలకు రూ. 28 లక్షలు చెల్లిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. మరికొన్ని చోట్ల నెలకు రూ..20 లక్షల వరకు చేతులు మారుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. కొన్ని శాఖల అధికారులకు ము డుపులు చెల్లిస్తున్నట్టు తెలిసింది. ఒక శాఖలోని కొందరు అధికారులకు ఒక్కొక్క చోట నెలకు రూ 2.50 లక్షల నుంచి రూ 4 లక్షల వరకు మామూళ్లు చెల్లిస్తున్నట్టు తెలుస్తోంది. మరో శాఖకు సంబంధించి ఒక్కొక్క చోట నెలకు రూ 50 వేల వరకు మామూళ్లు ఇస్తున్నారని ప్రచారం. దీంతో అక్రమార్కులు నిర్వహించే బియ్యం బ్లాక్ మార్కెట్ నిరాటంకంగా సాగుతుందని చెబుతున్నారు.

# ఎడిటర్ వాయిస్

## పసలేని ప్రసంగం

స్వచ్ఛ భారత్ నుంచి జల్ జీవన్ మిషన్ నుంచి పునరుత్పాదక ఇంధనం వరకూ, బ్యాంకింగు రంగాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించిన వాటితో సహా సంస్కరణల వరకూ అందులో ఏకరువు పెట్టారు. వీటన్నిటిని కూడా వికసిత్ భారత్ 2047 గురించిన అస్పష్ట భాషణలో పొందుపర్చారు. సాధించిన విజయాలుగా చెప్పుకున్న కొన్నిటికి వాస్తవ పునాది లేనే లేదు. ఉదాహరణకు పునరుత్పాదక ఇంధనం విషయానికి వస్తే జి20 దేశాలన్నీ కలసి సాధించిన దానికంటే ఇండియా ఒక్కటే ఎక్కువ సాధించిందని ఆయన చెప్పుకున్నారు. ఈ గొప్పలకు ప్రాతిపదిక ఏమిటో తెలియదు. మూడోసారి అధికారంలోకి వచ్చాక చేసిన తొలి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం గనక తన ప్రభుత్వం అమలు చేసే నూతన వైఖరులు, విధానాలు ఏమిటో మోడీ చెబుతారని ఎవరైనా ఆశిస్తారు. కాని అలాంటివాటి ఊసే లేదు. మనం స్వర్ణయుగ భారత్‌లోకి ప్రవేశించబోతున్నామన్న హామీ ఒక్కటే ఆయన ఇచ్చిన హామీ. లోక్‌సభ ఎన్నికలలో ప్రధానంగా ముందుకొచ్చింది ఉద్యోగ కల్పన సమస్య కాగా యువతకు ఇంటి ముంగిట్లో అసంఖ్యాకమైన ఉద్యోగావకాశాలు వచ్చేశాయని మోడీ ప్రకటించారు. కానీ ఈ అవకాశాలేమిటో మాత్రం నిర్దిష్టంగా చెప్పింది లేదు. ఆయన ప్రభుత్వం చేసిందల్లా ఒకటే. కేంద్ర బడ్జెట్‌లో ఉద్యోగాలతో ముడిపడిన కొన్ని ప్రోత్సాహకాలను ప్రకటించడమే. ఈ పథకాలు 500 అగ్రశ్రేణి కంపెనీలలో ఇంటర్న్‌షిప్ చేయడానికి అవకాశం కల్పిస్తాయి. ఇందులోనూ వేతనాల మొత్తంలో కొంత భాగాన్ని ప్రభుత్వం సబ్సిడీగా తన ఖజానా నుంచి సమకూరుస్తుంది. ఏమైనా ఈ నియామకం కూడా ఏడాది పాటు మాత్రమే వుంటుంది. అంటే నిర్ణీత కాలానికి మాత్రమే వారిని తీసుకుంటారన్నమాట. శిక్షణ పొందిన వారిని ఏడాది తర్వాత క్రమబద్ధీకరించకుండా మళ్లీ కొత్తవారిని నియమించుతారు. యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యకు ఇది ఏ విధంగానూ పరిష్కారం చూపబోదు. అయితే ఉద్యోగాల గురించి వున్నది ఈ ఒక్క ప్రస్తావన మాత్రమే. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఉత్పత్తి రంగం కీలకమని మోడీ అంటారు. భారతదేశం ఉత్పత్తి హబ్‌గా మారే రోజు ఎంతో దూరంలో లేదనీ చెబుతారు. అయితే ఉత్పత్తి రంగంలో, పారిశ్రామికాభివృద్ధిలో మన పరిస్థితి మాత్రం ఇందుకు సంబంధించి పెద్ద విశ్వాసం కలిగించదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం జిడిపిలో ఉత్పత్తి రంగం వాటా 2014లో 15 శాతం వుంటే 2024 ఆర్థిక సంవత్సరం నాటికి 13 శాతానికి పడిపోయింది. గత పదేళ్లలోనూ దాదాపు యాభై వేల చిన్న మధ్య తరహా పరిశ్రమల మూతల్లో 3,17,641 ఉద్యోగాలు లేకుండా పోయాయని సంబంధిత మంత్రి 2024 జులై 25న లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కనుక ఇండియా అంతర్జాతీయ పారిశ్రామిక హబ్‌గా రూపొందుతుందని మోడీ గొప్పలు చెప్పుకోవడం బూటకమని అర్థమవుతుంది. అవినీతిపై యుద్ధం గురించి మాట్లాడే సందర్భంలో మోడీ ఒక విచిత్రమైన ప్రస్తావన చేశారు. అవినీతిపై పోరాటం కోసం ఒక మూల్యం చెల్లించాల్సి వచ్చిందన్నారు. తన ప్రతిష్టనే ఫణంగా పెట్టినట్టు చెప్పారు. ఇక అవినీతికి వ్యతిరేకంగా తన పోరాటం పూర్తి నిజాయితీతో వేగంగా కొనసాగుతుందన్నారు. ఈ మొత్తం ప్రసంగంలో మరీ కపట పూరితంగా వున్న భాగం ఇదే. గౌతమ్ అదానీ గ్రూపు కంపెనీలు కార్పొరేట్ అవినీతికి, చట్టాల ఉల్లంఘనకు పాల్పడితే ఆ తీవ్రారోపణల నుంచి కాపాడటానికి మోడీ ఎంతగా బరితెగించిందీ గత ఏడాది చూశాం. ఇప్పుడు కూడా ఆయన ప్రభుత్వం అదానీ గ్రూపుపై దర్యాప్తుల విషయంలో లాలూచీ పడిన సెబీ అధ్యక్షురాలిని కాపాడేందుకు ఆయన ప్రభుత్వం ఎంతకైనా సిద్ధపడుతున్నదీ చూస్తున్నాం. మోడీకి సంబంధించినంత వరకూ అవినీతిపై పోరాటం అంటే ఇ.డి ని, సి.బి.ఐ ని ప్రతిపక్ష నాయకులపై ప్రయోగించడం, వారిపై తప్పుడు కేసులు బనాయించడం మాత్రమే. మోడీ ప్రధానమంత్రి పదవి చేపట్టినప్పటికీ తన పార్టీ మాత్రం లోక్‌సభలో మెజార్టీ కోల్పోయింది. ఆరెస్సెస్-బిజెపి ప్రధాన ఎజెండానే అనుసరిస్తా మనే సంకేతం ఇవ్వాలనుకుంటున్నారు. బిజెపి మూల ఎజెండాలో నిర్దే శించుకున్న మూడు ముఖ్యాంశాలు-370 ఆర్టికల్ రద్దు, అయో ధ్యలో రామమందిరం, ఏకరూప పౌరస్మృతి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# కాశ్మీర్ ఎన్నికలతో మోడీకి మరో పాఠం?

***సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఎన్నికల సంఘం (ఇ.సి) అనివార్యంగా నిర్వహిస్తున్న జమ్మూ కాశ్మీర్ ఎన్నికలపై ప్రపంచమంతా దృష్టి పెట్టింది. 2019లో మోడీ రెండవ సారి గెలిచిన తర్వాత 370వ అధికరణం రద్దు తర్వాత కేంద్రం చెప్పుకున్న గొప్పల నిజానిజాలేమిటో తెలుసుకునే సందర్భంగా అందరూ ఈ ఎన్నికలను చూస్తున్నారు. 2014లో చివరి సారి జరిగిన ఎన్నికలలో ఏర్పడిన శాసనసభ 2018లో రద్దయిన తర్వాత ఇంతవరకూ కాశ్మీర్‌లో ఎన్నికైన ప్రభుత్వమే లేకుండా పోయింది. సుప్రీం కోర్టు ఖచ్చితమైన ఆదేశాలిచ్చి వుండకపోతే ఇప్పుడైనా ఎన్నికలు జరిగేవా అనేది సందేహమే.***



కోర్టు చెప్పినట్టు ఇసి సెప్టెంబరు 30 గడువు కొంచెం పొడగించి సెప్టెంబరు 18, 25, అక్టోబరు 2 తేదీలలో మూడు దశలుగా జరుపుతున్నది. దాంతోపాటే హర్యానా ఎన్నికలు కూడా జరుపుతూ మహారాష్ట్ర ఎన్నికలు మాత్రం తర్వాతకు వాయిదా వేసింది. ఇందుకు ఇ.సి చెబుతున్న కారణం చూస్తే కాశ్మీర్ పరిస్థితిపై ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా చేసిన హడావుడి అవాస్తవమని తేలిపోతుంది. కాశ్మీర్ ఎన్నికలలో శాంతిభద్రతల రీత్యా అధిక సంఖ్యలో సాయుధ దళాలు అవసరం గనక మహారాష్ట్రలో ఎన్నికలు జరపలేమన్నది దాని సమాధానం. ఏమైనా అసలంటూ ఎన్నికలు జరపడం ఆహ్వానించదగిన పరిణామం. 370 రద్దుతో కాశ్మీర్ స్వయం ప్రతిపత్తిని రద్దు చేయడం, రాష్ట్ర హోదా తొలగించి కేంద్ర పాలిత ప్రాంతంగా చేయడం స్థానిక ప్రజలు ఏ మాత్రం ఆమోదించలేకపోయారు. దాన్ని వివిధ రూపాలలో వ్యక్తం చేస్తూ వస్తున్నారు కూడా. ఇప్పుడు పూర్తి స్థాయిలో ప్రకటించేందుకు, బిజెపిని దానితో చేతులు కలిపే పక్షాలనూ ఓడించేందుకు ఇది సరైన అవకాశమని భావిస్తున్నట్టు సంకేతాలు ఇస్తున్నారు. ఈ కారణం వల్లనే ఒకవైపున బిజెపి, మరోవైపున దానితో గతంలో చేతులు కలిపిన పిడిపి (పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ) రకరకాల మల్లగుల్లాలు పడుతుంటే అతి కీలకమైన పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని విజయం సాధించేందుకు వ్యూహాలు రచిస్తున్నది. ఆగష్టు 26 నామినేషన్ల ప్రారంభం కాగా ఈ లోగానే ఏదో ఒక అవగాహనకు రావాలన్నది ఆ రెండు పార్టీల లక్ష్యంగా వుంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తదితరులు నేషనల్ కాన్ఫరెన్స్ అధినేతలైన ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లాలతో చర్చలు జరిపి దాదాపు ఒక అవగాహనకు వచ్చినట్టు ప్రకటించడం ఈ దిశలో పెద్ద ముందడుగేనని చెప్పొచ్చు.

**బలాబలాల తీరు :** కాంగ్రెస్ కాన్ఫరెన్స్‌లు చివరి సారిగా 2008లో కలసి పోటీ చేసి విజయం సాధించాయి. 2014లో విడివిడిగా తలపడ్డాయి. ఆ ఎన్నికల నాటికి మెహబూబా ముఫ్తీ తండ్రి ముఫ్తీ మహ్మద్ సయ్యద్ జీవించి వున్నారు. 28 స్థానాలతో పిడిపి పెద్ద పార్టీగా రాగా కాన్ఫరెన్స్ 15కు పరిమితమైంది. బిజెపికి 25, కాంగ్రెస్‌కు 12 వచ్చాయి. జమ్మూలో స్థానాలు తెచ్చుకున్న బిజెపిని వదలిపెట్టి మిగిలిన లౌకిక పార్టీలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రజాస్వామిక వాదులు భావించినా అదిసాధ్యం కాలేదు. ప్రాంతీయ పార్టీలుగా ఎన్‌సి పిడిపి మధ్య వైరుధ్యాలే అందుకు కారణమైనాయి. జమ్మూలో స్థానాలు తెచ్చుకున్న బిజెపితో కలిపి సర్కారు ఏర్పాటు చేయడం తనకు ప్రయోజనమని పిడిపి భావించింది తప్ప పర్యవసానాలు పట్టించుకోలేదు. వాస్తవానికి ఆ రెండు పార్టీల రాజకీయ వ్యూహాలు పూర్తి విరుద్ధంగా వుంటాయి. ఎన్నికలలోనూ ఒకరినొకరు తీవ్రంగా తిట్టుకున్నారు. అయినా సరే ఎన్‌సిని రాకుండా చేయడం ధ్యేయంగా బిజెపి పిడిపి చేతులు కలిపి అధికారంలోకి వచ్చాయి. ముఫ్తీ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన ముఫ్తీ మరణం, దీర్ఘకాల అనిశ్చితి తర్వాత మెహబూబా పదవి చేపట్టినా ఇరుపార్టీల మధ్య సఖ్యత కుదిరింది లేదు. ఈ లోగా తీవ్రవాదులు, విచ్ఛిన్న శక్తుల కుట్రలకు తోడు తమ ఆధిపత్యం పెంచుకోవాలన్న బిజెపి ఆరాటం పరిస్థితిని ఇంకా దిగజార్చింది. చివరకు 2018 నవంబరులో అప్పటి గవర్నర్ సత్యపాల్ మాలిక్ శాసనసభ రద్దుకు సిఫార్సు చేశారు. ఆ కాలంలో జరిగిన కుటిల రాజకీయాలేమిటో ఆయనే తర్వాత బయిటపెట్టారు కూడా. వీటన్నిటి కారణంగా పరిస్థితి మరింత దిగజారింది. కాశ్మీర్‌లోనే తాము అధికారంలో భాగస్వాములు కావడం గొప్ప మార్పుగా భావించిన బిజెపి దాన్ని నిలబెట్టుకోవడమే ఏకైక లక్ష్యంగా దుస్సాహసాలకు పాల్పడింది. 2019లో 370 రద్దు దానికి పరాకాష్ట. ఒక విధంగా ఈ నిరంకుశ చర్య కలహిస్తున్న ఎన్‌సి, పిడిపిని ఇతర లౌకిక ప్రజాస్వామిక శక్తులను ఒకతాటి మీదకు తెచ్చింది. ముందు నుంచి ప్రజాస్వామ్య పోరాటంలోనూ తీవ్రవాదాన్ని ఎదుర్కోవడంలోనూ ముందున్న సిపిఎం సీనియర్ నాయకుడు, మాజీ ఎంఎల్ఎ మహ్మద్ యూసఫ్ తరిగామి వంటివారు ఈ కృషిలో చొరవ చూపారు. 370 రద్దు తర్వాత ఏడాదికి గుప్కార్ అలయన్స్ పేరిట ఒక తాటి మీదకు వచ్చి ఉమ్మడిగా పోరాడతామని ప్రకటించారు.

**డిడిసి, లోక్‌సభ సంకేతాలు :** అందుకు తగినట్టే 2020తె డిసెంబర్‌లో కాశ్మీర్‌లో జిల్లా అభివృద్ధి సంఘాలకు (డిడిసి) జరిగిన ఎన్నికలలో గుప్కార్ అలయన్స్ ఆధిక్యత సాధించగా బిజెపి జమ్మూలో ప్రభావం చూపించింది. మొన్నటి లోక్‌సభ ఎన్నికలలోనైతే జమ్మూలోని ఉద్దంపూర్, జమ్మూ స్థానాలు బిజెపి గెల్చుకోగా, శ్రీనగర్, అనంతనాగ్ రాజౌరి నేషనల్ కాన్ఫరెన్స్ తెచ్చుకుంది. కాశ్మీర్ లోయలోని బారాముల్లా స్థానం నుంచి పిడిపిపై నేషనల్ కా న్ఫరెన్స్ తరపున ఒమర్ అబ్దుల్లా విజయం సాధిస్తారని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేయగా వేర్పాటువాద అవామీ ఇత్తేహాద్ పార్టీ అభ్యర్థి, మూడు సార్లు ఎంఎల్ఎ షేక్ అబ్దుల్ రషీద్ ఇంజనీర్ స్వతంత్రుడుగా విజయం సాధించారు. ప్రస్తుతం జైలు శిక్ష అనుభవిస్తున్న ఆయన ప్రత్యేకంగా కోర్టు ద్వారా వచ్చి ప్రమాణ స్వీకారం చేయడం మీడియాను ఆకర్షించింది. లోక్‌సభ ఎన్నికలలో వచ్చిన ఓట్ల ప్రకారం చూస్తే నేషనల్ కాన్ఫరెన్స్ 36 చోట్ల, బిజెపి 29 చోట్ల ఆధిక్యతలో వుండగా మొహబూబా మఫ్తి పిడిపి కేవలం అయిదు చోట్ల. కాంగ్రెస్ ఏడు చోట్ల ఆధిక్యత తెచ్చుకోగలిగాయి. కాంగ్రెస్, ఎన్‌పి 'ఇండియా'లో వున్నా లోక్‌సభ ఎన్నికల్లో విడివిడిగానే పోటీ చేశాయి. ఈ ఫలితాల ప్రభావంతో కూడా కేంద్రం సుప్రీం కోర్టు ఆదేశించినా ఎన్నికలు వాయిదా వేస్తూ వచ్చింది. పైగా హోం శాఖ లెఫ్టినెంట్ గవర్నర్ పాలనాధికారాలు నియామక అధికారాలు మరింత పెంచేసింది. జమ్మూలో సీట్లు పెంచుకోవడంతో పాటు రిజర్వేషన్ల పాచికనూ ఉపయోగించింది. టెర్రరిజం అణచివేత పేరిట సైనిక దళాల చర్యలు, రాజకీయంగా గవర్నర్ అధికారాలు పెంపు, కార్పొరేట్లకు నజరానాల పెంపు, మతపరమైన విభజన తీవ్రం చేయడం ఉధృతంగా సాగించింది. మరోవైపున తీవ్రవాద కార్యకలాపాలు కాశ్మీర్ నుంచి జమ్మూకు వ్యాపించాయంటూ అక్కడ ప్రత్యేకంగా సైనిక బలగాలను పెంచింది. ఇంత జరుగుతున్నా ప్రధాన ప్రాంతీయ పార్టీలైన పిడిపి ఎన్‌సి మాత్రం పరస్పర వైరుధ్యాలనే ప్రధానంగా చూస్తూ చేతులు కలపడానికి నిరాకరించడమే లోపం, కాని ప్రజల్లో మాత్రం వ్యతిరేకత పెరిగింది. మొదట్లో ప్రాంతీయ పార్టీలను కేంద్రానికి ఏజంటుగా చూసిన వారే ఈ పరిణామాల తర్వాత బలపర్చడం మొదలు పెట్టారు. ఆఖరుకు కొంత కాలం ఎన్నికలకు దూరంగా వుండిపోయిన పార్టీలు కూడా ఓట్లతోనే సమాధానమిస్తామని రంగంలోకి దిగాయి, రషీద్ ఇంజనీర్ విజయం అలాంటిదే. లోక్‌సభ ఎన్నికల్లో ఆయన అవామీ పార్టీకి 14 చోట్ల ఆధిక్యత వచ్చింది. కాశ్మీర్ లోయలో ఎన్‌సి, పిడిపిలకు కలిపితే 70 శాతం ఓట్లున్నాయి గాని అవి కలిసి పోటీ చేసే అవకాశం కనిపించదు. బిజెపి గెలిచిన జమ్మూ స్థానం ఉద్దంపూర్‌లో కూడా దానికి పది శాతం ఓట్లు తగ్గగా కాంగ్రెస్ ఓట్లు పెరిగాయి. ఇదేగాక జమ్మూ కాశ్మీర్ పీపుల్స్ పార్టీ, ఆప్ పార్టీ కూడా ఓట్లు తెచ్చుకున్నాయి.

### భాష్యం స్కూల్లో ఘనంగా నిర్వహించిన
## కృష్ణాష్టమి సంబరాలు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని అమలాపురం భాష్యం పాఠశాలలో విద్యార్థులు శ్రీకృష్ణ , గోపికల వేషధారణలతో అలరించారు. భాష్యం పాఠశాలల జోనల్ ఇంచార్జ్ జవ్వాది వెంకట శ్రీనివాస్ విద్యార్థులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో ఉట్టి ఉత్సవ కార్యక్రమం నిర్వహించగా విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సి హెచ్ రవి, చాంప్స్ ఇంచార్జీ కె నాగశ్రీ ఉపాధ్యాయిని ఉపాద్యాయులు పాల్గొన్నారు.

### బాలయోగి స్టేడియంలో
## జాతీయ క్రీడా దినోత్సవము ప్రారంభం




**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** జాతీయ క్రీడా దినోత్స వము పురస్క రించు కొని భారత ప్రభుత్వం 23 ఆగస్టు నుండి 31 ఆగస్టు వరకు వారం రోజుల పాటు వివిధ కార్య క్రమాలను నిర్వహిస్తు న్నామని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి పి.యస్ .సురేశ్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా సోమవారం అమలాపురం జి.ఎం.సి. బాలయోగి స్టేడియం లో క్రీడాకారులతో"ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ" చేయించారు.ఈ రోజు కృష్ణాష్టమి కావడం వల్ల పాఠశాల కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినం కావడం వల్ల రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు అందుబాటులో ఉన్న వసతి గృహాలను సందర్శించి "ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేయించినట్లు సురేశ్ కుమార్ తెలిపారు. వారం రోజుల పాటు వివిధ క్రీడల పై పోటీలు నిర్వహించి బహు మతులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ డి ఓ (జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్), మండేల బాబి, వంటెద్దు బాబి, డాక్టర్ సురేష్, కానూరి అరవింద్, బూరగాయల శివ, నల్లా శివ,కోచ్ బీమేష్,కామేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా
## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**చింతూరు, విశ్వంవాయిస్ :** చింతురులోని సినిమహల్ యూత్ ఆధ్వర్యంలో లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తొలత కనకదుర్గ గుడి నుండి ద్విచక్ర వాహనాల ద్వారా ఊరు మొత్తం ర్యాలీ చేయగా.. చిన్నారుల శ్రీకృష్ణ ,గోపికల వేషధారణతో కార్యక్రమం ఆకట్టుకున్నాయి. తదుపరి నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువత ఉషారుగా పాల్గొని జయప్రదంగా జరిపారు.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకలు




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** జనుపల్లి, రావులచెరువు రోడ్డులో ఇస్కాన్ రామాలయం దగ్గర సోమవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ విద్యార్థి, విద్యార్థులకు వివిధ కేటగిరిలో చూపిన ప్రతిభ ఆధారంగా బహుమతులు ప్రధానం చేశారు. ఉట్టి కొట్టే ఉత్సవం వైభవం గా సాగింది.. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు పాల్గొన్నారు. కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరావు, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు చెల్లుబోయిన శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ, కాకాపల్లి వెంకట నారాయణ, గంధం శ్రీను, ఇస్కాన్ మేనేజర్ శ్యామ్ సత్య ధర్మ దాస్, భక్త బృందం పాల్గొన్నారు.

## ఇస్కాన్‌లో ఆదిత్య ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ల సేవలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు 108 మంది శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఇస్కాన్ టెంపుల్ లో ఉదయం 7:30 నుండి రాత్రి 8 గంటల వరకు రెండు విభాగాలుగా భక్తులకు సేవల ను అందించారు. ప్రసాదాల వితరణ విషయం లోనూ, వృద్ధులను తీసుకెళ్లడం విషయంలోనూ, పసిపిల్లలను జాగ్రత్తగా చూస్తూ , భక్తులను వరుస పద్ధతిలో పంపించడంలోనూ చక్కని నియమ నిబంధనలతో క్రమశిక్షణతో సేవలు అందించారని ఇస్కాన్ కు చెందిన రవీంద్ర ప్రభు ఈ సందర్భంగా వాలంటీర్లను అభినందిస్తూ తెలియజేశారు ఈ కార్యక్రమానికి ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జి.వి.ఎస్ .నాగేశ్వరరావు డాక్టర్ బి హెచ్.వి.రమాదేవి ,కె.మహేశ్వరి మరియు పోలు కొండ సాయి తదితరులు సహకరించారు. అత్యధిక సంఖ్యలో ఆధ్యాత్మిక సేవలో పాల్గొన్న వాలంటీర్లను ఆదిత్య ప్రిన్సిపాల్స్ సిహెచ్. ఫణికుమార్ ఎస్. కె.ఎన్. రెహమాన్, రామకృష్ణ చంద్రశేఖర్ లు అభినందించారు.

## కులమతాలకు అతీతంగా దర్శనమిచ్చిన కృష్ణుడు

దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం పరమాత్ముడు ఎప్పుడు సిద్ధంగా ఉంటాడు. ఎన్నో అవతారములు స్వీకరిస్తూ, ఎన్నో బాధలు సహిస్తూ అవతార పరమార్థాన్ని నెరవేరుస్తూ ఉంటాడు. మహా విష్ణువు స్థితికారుడుగా లోకాలను కాపాడడానికి స్వీకరించిన అవతారములలో అత్యంత మహిమాన్వితమైన సంపూర్ణ అవతారం కృష్ణావతారం. మానవులలో సహజంగా ఉండే కోపతాపాలు,ఈర్ష్యాద్వేషాలు, మదమత్సరములు, కుటిల యత్నాలు వంటివి అన్నీ పైకి కనిపిస్తూ అంతర్లీనంగా అడుగడుగునా పరమపదానికి దగ్గర చేసే అవతారం ఈ కృష్ణావతారం. అయితే ఎంతటి పరమాత్ముడైనా తన భక్తుల వద్దకు వచ్చేసరికి వెన్నలా కరిగిపోయేవాడే. కృష్ణావతారంలో తాను సాక్షాత్తూ పరంధాముడైనప్పటికీ గొల్ల పిల్లలల్తో కలిసి వారి ఎంగిలి కూడా తిననాడు. దుర్యోధనుడి విందు కాదని విదురుడు భక్తి పారవశ్యంలో పెట్టిన అరటి తొక్క తిన్నాడు. విదురుడి కుటీరములో బస చేసాడు.యువరాజు అయి ఉండి కూడా గోకులంలో మట్టిలో, ధూళిలో పడి ఆడాడు. పాడాడు. తన భక్తులు ఏది పెడితే అది తిన్నాడు. ఎక్కడ ఉండమంటే అక్కడ ఉన్నాడు. జాతి మత భేదాలు, అంతస్థుల తారతమ్యాలు చూడలేదు. పదకవితా పితామహులైన అన్నమయ్యగారు అన్నట్టు ప్రత్యక్ష తార్కాణం మన "ఉడిపి కృష్ణుడు" అని సభక్తికంగా, సగర్వంగా చెప్పవచ్చు. సాధారణముగా భగవంతుడిని దర్శించడం కోసం భక్తులు వెళ్ళాలి. స్వామి కనిపించేలా, ఎలా వెళితే వీలుగా ఉంటుందో చూసుకుని వెళ్ళాలి. కానీ ఉడిపిలో మాత్రము సాక్షాత్తూ కృష్ణయ్యనే తన భక్తుడికి కనిపించేలా తిరిగి పోవడం జరిగింది. ఎలా ? ఏమిటి? అనేది తెలుసుకుందామా? శ్రీ మధ్వాచార్యులు



ఉడిపి కృష్ణ మఠములో ఉన్న కాలములో, కనకదాసు అనే పేరు కలిగిన తక్కువ జాతికి చెందిన ఒక వ్యక్తి కృష్ణుని ఆరాధనలో లీనమై ఉండేవాడు. కృష్ణుని భక్తిలో పరవశుడై ఉండేవాడు. ఉడిపిలో ఉన్న కృష్ణుడి దివ్య మంగళ విగ్రహాన్ని కనులారా చూడాలని ఎంతో ఆరాటపడేవాడు. కానీ, అతనికి ఆలయ ప్రవేశార్హత లేనందున బయట నిలబడి భక్తిగా నమస్కరించేవాడు. ఆలయం వెనుక ఉన్న ఒక చిన్న గుడిసెలో నివసిస్తూ కృష్ణ భక్తిలో లీనమై ఉండేవాడు. అతని భక్తికి, ఆర్తికి పరవశుడైన కృష్ణుడు అతని కుటీరం వైపుగా తిరిగాడు. అక్కడ ఉన్న గోడలో చిన్న చీలిక కూడా ఏర్పడేలా చేసాడు. అది గమనించిన కనకదాసు తన భాగ్యానికి పొంగిపోతూ ఆ సన్న సందులో నుంచి కృష్ణ దర్శనం చేసుకుని తన జన్మ చరితార్థం అయింది అని భావించేవాడు. ఏమిటి ఇలా జరిగింది అని ధ్యానంలో తెలుసుకున్న మధ్వాచార్యులు అమితమైన ఆనందంతో ఆ భక్తుని గౌరవించి గోడలోని చీలికను పూడ్చకుండా అక్కడ ఒక కిటికీ ఏర్పాటు చేయించి మరింత సులువుగా కనకదాసు కృష్ణుడి దర్శనం చేసుకునే వీలు కల్పించారు. భగవంతుని కృపకు పాత్రులు అవ్వడానికి ఏ భేదాలు అడ్డు రావని, ప్రేమతో కూడిన భక్తి మాత్రమే మార్గమని మరొకసారి ఆ భక్తుని ఆదరించి లోకానికి చాటారు. ఇప్పటికీ ఉడిపిలో అదే ఆచారం కొనసాగుతోంది. కృష్ణుడి దర్శనం ఇప్పటికీ కనకదాసు గారి కోసం నిర్మించబడిన కిటికీలో నుంచే ఉంటుంది. అంటే భగవంతుడు భక్త పరాధీనుడు. కుల మత భేదాలకు అతీతముగా ఆ పరంధామునికి భక్తితో చేరువ అవ్వవచ్చు అని కలియుగములో కూడా రుజువు అయ్యింది కదా. మనమంతా కూడా కనకదాసు గారిలా ఆ భక్త సులభుని పాదారవిందములను వదలకుండా పట్టుకుని తరిద్దాము.

# విశ్వ వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...






## మదర్ తెరిసా జయంతిలో

# ఆదిత్య వాలంటీర్లు దాతృత్వం

### గౌతమి జీవకారుణ్య సంఘం వృద్ధాశ్రమంలో నూతన వస్త్రాలు,పండ్లను పంపిణీ





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు గౌతమీ జీవ కారుణ్య సంఘం లో మదర్ థెరిస్సా పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఉదయం వృద్ధులందరికీ పండ్లు, బిస్కట్లు, పేస్టులు, చీరలు, పంచలు, తువ్వాళ్ళు పంపిణీ చేశారు. 2003వ సంవత్సరం నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం ఇదే విధంగా పలు సేవలు రాజమండ్రి ఆదిత్య సంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఆదిత్య ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి .వి. ఎస్. నాగేశ్వరరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులలో ఈ సేవా తత్పరత పెంచడంలో గంగిరెడ్డి కృషి గణనీయమైనదని తెలియజేశారు. తాను కూడా పేద విద్యార్థులు చదివిస్తున్నానని శేషారెడ్డి సహకారం కూడా కోరానని తెలియజేశారు. మరోక అధితి డి ఎస్ పి దిశ సభ్యులు కదలి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి వృద్ధులు అవుతారని ఇటువంటి వృద్ధాశ్రమాలకు చేరే విధంగా పెంచకూడదని మానవత్వంతో ఎవరి ఇళ్లల్లో వాళ్ళు ఉండి సేవలు అందించాలని భవిష్యత్తులో వృద్ధాశ్రమాలు లేకుండా ఎవరి కుటుంబాల్లో వాళ్ళు పూర్వం వలె సంతోషంగా జీవించాలని తెలియజేశారు. విద్యార్థులు చక్కని ఉద్యోగాలు సంపాదించి ఎక్కడ పేదరికము అసహ్యత ఉన్నదో అక్కడ ఆదుకోవాలని తుమ్మిడి విజయ్ కుమార్ క్లాత్ మర్చంట్ చెప్పారు. సేవారత్న లోలభట్టు శ్రీనివాసరాజు వృద్ధులకు పేస్టులు అందించి ఎప్పటికి తన సేవా కార్యక్రమాన్ని కొనసాగించారు. ఎఫ్.ఎస్.ఎస్. సుధాకర్ పట్నాయక్, బాపమణి దీప్తి సొసైటీ, పోలీస్ కానిస్టేబుల్ ఆలీ, డాక్టర్ బిహెచ్‌వి రమాదేవి, కె మహేశ్వరి, వాలంటీర్లు లక్ష్మీ సుమ, శ్రావణి, మనోజ్, సూర్య తదితర ఎన్ఎస్ఎస్ రెడ్ క్రాస్ వాలంటీర్లు పాల్గొన్నారు. అంతేకాక ఇస్కాన్ మందిరంలో కూడా 150 మంది వాలంటీర్లు భక్తులకు సేవలు చేస్తూ వరుస క్రమంలో గుడికి పంపించడం పిల్లలకు వృద్ధులకు సహాయ సహకారాలు అందించడం జరిగిందని ఈ సందర్భంగా డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ సేవాకార్యక్రమాలలో విద్యార్థుల సైతం పాల్గొంటారని వారి పుట్టినరోజులు అవి ఇక్కడే చేసుకుంటారని వారిలో మానవత్వం పెంపొందించే దిశగా తయారు చేస్తున్నామని భక్తి, సమాజ సేవ, ఆధ్యాత్మికత, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే విధంగా చేసి, అంతర్గత తెలివితేటలను వెలికి తీసే పని కూడా ఆదిత్య విద్యాసంస్థల్లో ప్రధానమైన అంశమని ఆదిత్య రమ చెప్పారు. నేటి యువతలో మానవతా బీజాలు నాటవలసిన ఆవశ్యకత మనందరి పైన ఉన్నదని డాక్టర్ బి హెచ్.వి.రమాదేవి తెలియజేశారు. విద్యార్థులు వదల సంఖ్యలో ఈ సేవా కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చినందుకు తమకెంతో ముచ్చటగా గర్వంగా ఉన్నదని ప్రిన్సిపాల్ సి.హెచ్. ఫణికుమార్ ఎస్ .కె. ఎన్. రెహమాన్ రామకృష్ణ చంద్రశేఖర్లు వారిని అభినందించారు.

## విష్ణు మూర్తి అసత్య, నిరాదార

# ఆరోపణలు చేస్తే ఖబర్దార్

### సర్పంచ్ ని విమర్శించే స్థాయి నీకు ఉందా: సర్పంచ్ మంగయ్యమ్మ







**అల్లవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం ఓడలరేవు గ్రామం లో మాజీ సర్పంచ్ కొల్లు విష్ణు మూర్తి రెండు సంవత్సరాలు నుండి ఇంటి పన్ను పంచాయతీ కి చెల్లించడం లేదు. అలాగే ఓడలరేవు గ్రామం మరిడమ్మ సెంటర్ లో కాంప్లెక్స్ రెండు అంతస్తులు లు బిల్డింగ్ నిర్మించుకుని పన్ను వేసేందుకు ఆధార్ కార్డు కానీ, బిల్డింగ్ డాక్యుమెంట్స్ ఇప్పటివరకు ఇవ్వకుండా కాలయాపన చేసి నెలకి 25 వేలు ఆదాయం వస్తున్నా పన్ను కట్టలేకపోతున్నావ్ సర్పంచ్ ని విమర్శించే స్థాయి నీకు లేదని ఓడలరేవు గ్రామ సర్పంచ్ మల్లాడి మంగయ్యమ్మ ఘాటుగా ఆరోపించారు.విష్ణు మూర్తి భార్య సత్యవతి సర్పంచ్ పదవీ ముగిసే సమయానికి పంచాయతీ నిధులు 50 లక్షలు రూపాయలు ఉన్నాయని అవి ఏమి చేసారని అడిగిన విష్ణు మూర్తి అన్ని ఆదారాలతో పంచాయతీ లో ఆ సమయానికి 50 లక్షలు రూపాయలు ఆదారాలతో రుజువు చేయాలని గ్రామ ప్రజలకు నిజాలు తెలియాలని అసత్య ఆరోపణలు నిరాధార ఆరోపణలు చేస్తే కుదరదని 50 లక్షలు రూపాయలు ఎక్కడ ఉన్నాయో నిరూపించాలని మల్లాడి మంగయ్యమ్మ డిమాండ్ చేసారు .ఓడలరేవు గ్రామ పంచాయతీ కి సంవత్సరానికి 20 లక్షలు రూపాయలు ఆదాయం ఉంటే, మరో 11 లక్షలు రూపాయలు ఓఎన్జిసి టెర్మినల్ కొత్త భవనాలకు పన్నులు వేసి పంచాయతీ అదయాన్ని 31 లక్షకు పెంచామని మంగయ్యమ్మ తెలిపారు.గ్రామాల్లో ఇప్పటివరకు చేసిన అభివృద్ధి చూసి విష్ణు మూర్తి ఓర్వ లేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని నోరు అదుపులో పెట్టుకోవాలని అన్నారు.



మల్లాడి మంగయ్యమ్మ

విడత విడతలు గా జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి కలెక్షన్ లు చాలా వరకు పూర్తి చేశామని ఇంకా రెండవ పేజ్ లో మిగిలినవి పూర్తి చేస్తామని ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ స్వామి చెప్పారని గ్రామం అంతా త్రాగు నీరు ఇంటింటికి అందిస్తామని , సి ఎస్ ఆర్ నిధులు ద్వారా నా సొంత స్థలం ఇచ్చి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించడం జరిగిందని, సంక్రాతి కి ప్రతి రేషన్ కార్డు లబ్ధి దారుడికి కిట్లు అందించడం జరిగిందన్నారు.ప్రతీ విద్యార్థి కు ఓఎన్జిసి సహకారం తో 6 వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్న విద్యార్థుల కు ఉచితం గా సైకిల్ లు పంపిణీ చేయడం జరిగింది. ఓడలరేవు బీచ్ తీరం లో యత్రికుల కోసం మరుగుదొడ్డు సదుపాయాలు కల్పించడం జరిగిందని అన్నారు. ఓఎన్జిసి లో 16 డి ఆర్ పోస్ట్ లు, 8 ఫైర్ పోస్ట్ లు ఎటువంటి రాజకీయాలు, పార్టీ లు చూడకుండా అర్హత అయిన వారికి ఇవ్వడం జరిగిందని మంగయ్యమ్మ అన్నారు. జానవాశాల మధ్య పలు సెంటర్ లలో ప్రయాణికులు, ప్రజలు కోసం ఓఎన్జిసి సహకారం తో 70 బల్లలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఏటు గట్టు బలపరిచిన రోడ్డు అభివృద్ధి చేశామని అన్నారు.మీరు వార్డు మెంబెర్ కి సర్పంచ్ కి పోటీ చేసారు ప్రజలు చిత్తుగా ఓడించారు, 5 నెలలు ప్రజలే పంచాయతీ కి రాకుండా అడ్డుకున్న విషయం నీకు గుర్తులేదా,విష్ణు మూర్తి తప్పుడు ఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదు, ని పై పరువు నష్టం దావా వేయడానికి అయినా సిద్ధం అని సర్పంచ్ మంగయ్యమ్మ హెచ్చరించారు.

## ఘనంగా ఆపిల్ ప్లేస్కూలులో

# కృష్ణాష్టమి వేడుకలు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** కృష్ణ తత్వం అర్థం అయితే వారి భవిషత్ బంగారు బాట పడుతుందని ఉపాధ్యాయులు అన్నారు. ఉపాధ్యాయులు ప్రదర్శించిన రూపకం చిన్నారి కృష్ణుడు వెన్న దోంగలించడం, చిన్ని కృష్ణుడు ని చిలిపి చేష్టలు అర్థమయ్యే రీతిలో ప్రదర్శించారు. చిన్నారులు కేరింతలు కొట్టారు. చిన్నారులందరూ చిన్ని కృష్ణుడు,చిన్ని గోపికల వేషధారణలతో స్కూలుకు వచ్చి వివిధ నాట్యాలు రూపకాలతో అబ్బురపరిచారు.ఉపాధ్యాయులు చిన్నారులు గా మారి చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.అనంతరం ఉట్టిని కొట్టే కార్యక్రమంలో విద్యార్థులందరూ కేరింతలు కొడుతూ శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆపిల్ స్కూల్ స్కూల్ కరస్పాండెంట్ బలుసు ప్రజ్ఞ మాట్లాడుతూ విద్యార్థులకు మనదేశంలో జరుపుకునే పండుగలు,సంస్కృతీ సాంప్రదాయాలను పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు అనిత, లౌషిక, సుప్రియ, హారిక, దేవకుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు.

# చిన్ని కృష్ణుల సవ్వడి


### ఎంపీఎస్‌లో ఘనంగా జన్మాష్టమి వేడుకలు



**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** గోవిందుడు అందరివాడేలే అంటూ గోపికమ్మలు తమ చిలిపి చేష్టలతో గోపాలుణ్ణి ఆటపట్టించిన వైనంతో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు మండపేట పబ్లిక్ స్కూల్,జూనియర్ కాలేజ్‌లో ఘనంగా నిర్వహించారు. విద్యా ర్థులు చిన్నారి కృష్ణులుగా,గోపికలుగా అలంక రించుకుని ఆకట్టుకున్నారు. సంప్రదాయ బద్దంగా ఉట్టి కొట్టి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. కృష్ణుని జననం ప్రపం చానికి మేలు చేకూర్చిందని నమ్మిక. కృష్ణతత్వంలోనే పరమార్థం ఉందని విశ్వాసం. గీతోపదేశం ద్వారా ప్రపంచానికి మానవాళి మనుగడకు మార్గదర్శకం ఇచ్చిన భగవంతుని సారాన్ని కృష్ణుని అవతారంలో కొలవడం రివాజు. అన్ని మతాల సంస్కృతీ సంప్రదాయాలు కాపాడడం ఎంతో ముఖ్యమని, భావితరాలకు పండుగలు, సంస్కృతిని తెలియజెప్పేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని మండపేట పబ్లిక్ స్కూల్,జూనియర్ కాలేజ్ డైరెక్టర్ వల్లూరి చిన్నారావు పేర్కొన్నారు.

**ఆకట్టుకున్న చిన్ని కృష్ణులు, బుల్లి గోపికలు :** విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలోతమదైన శైలి కనబరిచే మండపేట పబ్లిక్ స్కూల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు కృష్ణాష్టమి వేడుకల్లో అలరించారు. అలరే కృష్ణయ్య రావయ్యా మా ఇంటికి అంటూ జానపదాలు ఆలపించారు. చిన్ని కృష్ణునిలో ఎల్ కేజీ ,యుకేజీ చిన్నారులు ఎంతగానో ఆకట్టుకున్నారు. హొయలొ లొకించే బుల్లి గోపికలు ముచ్చటగొలిపారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉట్టి కొడుతూ ఉత్సాహం, కేరింతలు,పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఉట్టికొట్టే కార్యక్రమంలో విద్యార్థులు కేరింతలు కొడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. 9వ తరగతి విద్యార్థులు గాలిలో ఎగురుతూ ఉట్టికొట్టారు. అలాగే 10వ తరగతి మరియు జూనియర్ కాలేజ్ విద్యార్థులు సైతం ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### బెండమూర్లంక సెంటర్లో కృష్ణాష్టమి వేడుకలు



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం బెండమూర్లంక సెంటర్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గుర్రం పెదకాపు (కొండల రాయుడు) ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీకృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం 350 మందికి వస్త్రాలను పంపిణీ చేశారు.1500 మందికి అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించి, కోలాటం నిర్వహించి ఉట్టిని కొట్టి ఉత్సాహంగా వైభవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుర్రం బాబ్జి,నవ్వాబత్తుల నాగు, గుర్రం వెంకటేశ్వరావు, సూర్యా రావు పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# గోపాల్‌నగర్ శ్రీకృష్ణస్వామి దేవాలయం అభివృద్ధికి సహకరిద్దాం

### ధర్మాన్ని కాపాడండి..కలసికట్టుగా విజయం సాధించండి

### గోపాల్ నగర్ దేవాలయం శ్రీకృష్ణ స్వామినీ దర్శించుకున్న ఎంపీ పురందేశ్వరి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక రెండోవార్డు గోపాలనగర్ పుంత రోడ్డులోని శ్రీకృష్ణ స్వామి వారి దేవస్థానం వద్ద కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. కలశస్థాపన , మంత్ర పుష్పం, దీపారాధన ఆలయ అర్చకులు అధ్వర్యంలో జరిగాయి. ఆలయ కమిటీ అధ్యక్షుడు పక్కుర్తి సత్తిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు,రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి హాజరయ్యారు. కమిటీ ప్రతినిధులు ఆమెకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.శ్రీకృష్ణ స్వామి వారిని ఆమె దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కోలాటాన్ని ఎంపీ పురందేశ్వరి తిలకించి, ఆనందం వ్యక్తంచేశారు.గోపిక, కృష్ణ వేషధారణలతో వచ్చిన చిన్నారులతో ముచ్చటించారు. గోశాలను సందర్శించారు. ఈసందర్బంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ కృష్ణాష్టమి స్ఫూర్తి..బాధ్యతను అందరికీ తెలియ జేయాల్సిన అవసరం





ఉందన్నారు. ఫలితాన్ని ఆశించకుండా ధర్మాన్ని కాపా డాలన్నారు. ఉట్టికొట్టి కృష్ణ జన్మాష్టమి చేసుకుంటామని ఆమె గుర్తుచేస్తూ, ఉట్టి కొట్టడం అనేది లక్ష్యం నిర్దేశించుకోవడానికి నిదర్శనమన్నారు. అందరూ కలిసి కట్టుగా విజయం సాధించాలన్నారు. గడిచిన ఐదేళ్లు ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని ఆమె పేర్కొంటూ, విముక్తి పొందే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. జనసేన సిటి ఇంచార్జి అత్తి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఏటా ఇక్కడ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు.అందరూ ఐక్యంగా ఉండాలనే ఇలాంటి వేడుకల పరమార్థం తెలుసుకోవాలని అయన అన్నారు.ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, జనసేన పార్టీ రాజమండ్రి ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణుగోపాల రాయుడు,బిజెపి జిల్లా అధ్యక్షులు అధ్యక్షుడు బొమ్ములదత్తు, ఆర్యాపురం బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, రెడ్డి మణి, మరుకుర్తి రవి యాదవ్,దుర్గ యాదవ్, అంకం గోపి, మానే దొరబాబు, మరుకుర్తి కుమార్ యాదవ్,జోగి నాయుడు, తదితరులు విచ్చేసి, శ్రీకృష్ణస్వామిని దర్శించుకున్నారు.



ఆర్యాపురం శ్రీ రాధాకృష్ణ మందిరంలో

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక ఆర్యాపురంశ్రీకృష్ణ చైతన్య మిషన్,ఆశ్రమం, శ్రీ గౌరాంగ రాధాకృష్ణ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీల త్రిదండి స్వామి భక్తి వైభవ పూరీ గోస్వామి మహారాజ్, శ్రీల ఆచార్యదేవ శ్రీ త్రిదండి స్వామి భక్తి కమల గోవింద గోస్వామి మహారాజ్ ఆశీస్సులతో ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శ్రీ త్రిదండి స్వామి భక్తి కంకణ బన మహారాజ్ సోమవారం ఉదయం 4న్నరకు మంగళహారతితో మొదలుపెట్టి, తులసి ప్రదక్షిణ, నగర సంకీర్తన, గోపూజ, హరినామ సంకీర్తన తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆశ్రమం ఇన్చార్జి శ్రీపాద హరిదాస్ బ్రహ్మచారి తెలిపారు. గొకుల్ టీవీఎస్ అధినేత నారా వివి సత్యనారాయణ, ఎస్బి మోటార్స్ అధినేత ఎం. రంగప్రసాద్, నిమ్మలపూడి గోవింద్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

అందరూ మదర్ తెరిసా

# ఆశయాలకు కృషి చేయాలి

**స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో మదర్ తెరిసా జయంతి వేడుకలు ఘనంగా**

**వృద్ధులకు చీరలు పంపిణీ చేసిన చైర్మన్ పోసికుమార్, సత్య**



**ధవలేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం రూరల్ ధవలేశ్వరం గ్రామంలో స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ట్రస్ట్ చైర్మన్ ముత్యాల పోసికుమార్, సత్య దంపతుల ఆధ్వర్యంలో మదర్ తెరిసా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోసి కుమార్ మాట్లాడుతూ సేవకు ప్రతిరూ పమైన మదర్ తెరిసా ఆశయాలకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం దాతలు వేమగిరి జనసేన పార్టీ నాయకులు అల్లంపల్లి ప్రసాద్ ఏర్పాటు చేసిన చీరలు,దాతలు జి జై కుమార్, జి జయప్రద, జి నాగార్జున, జి శ్రావ్య మేడం ఏర్పాటు చేసిన భోజనాలను వృద్ధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కెవిఆర్ సాగర్, బసన బోయిన దుర్గ, వృద్ధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

కోరుకొండ ఎస్సైగా

# శ్యామ్ సుందర్ బాధ్యతలు

**అసాంఘిక కార్యక్రమాలపై కఠిన చర్యలు**



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** కోరుకొండ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా శ్యామ్ సుందర్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన కొవ్వూరు రూరల్ తాళ్లపూడి నుండి బదిలీపై కోరుకొండ విచ్చేశారు. ఈయనకు ఎస్సై ఆనంద్ కుమార్, పోలీస్ సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ గతంలో రాజమహేంద్రవరం త్రీ టౌన్‌లో పనిచేశానన్నారు. మధురపూడి విమానాశ్రయానికి బందోబస్తు నిమిత్తం వచ్చానన్నారు. కోరుకొండ పరిసర ప్రాంతాలపై తనకు అవగాహన ఉందని, కోరుకొండ మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏజెన్సీకి దగ్గర కావడంతో గంజాయి వంటి రవాణా పై నిఘా పెంచుతామన్నారు. ప్రజల శాంతిభద్రతల కోసం 24 గంటలు పని చేస్తానని, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తనకు పూర్తి సహకారం అందించాలన్నారు. కోరుకొండ ప్రజలు అను నిత్యం ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా ఇక్కడ పనిచేసిన ఆనంద్ కుమార్ విజయవాడ భవానిపురం స్టేషన్ కు బదిలీపై వెళ్లారు. ఆయనకు ఎస్సై శ్యామ్ సుందర్, పోలీస్ సిబ్బంది పూలమాలలు వేసి సాల్వతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి ఆటోఎక్స్‌పోకు విశేష స్పందన

**ప్రజలను ఆకట్టుకున్న అన్ని రకాల కారులు, బైక్స్ ర్యాంపు షో**





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** క్రియేటర్స్ ఈవెంట్ ఆర్గనైజేషన్ నిర్వహించిన ఆటో ఎక్స్పోకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. రోటరీ క్లబ్ ప్రతినిధి తీగెల రాజా, శివకుమార్ ఆధ్వర్యంలో ఈనెల 24,25 తేదీల్లో రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో రెండ్రోజులు ఆటో ఎక్స్పోను నిర్వహించారు. ఈ ఆటో ఎక్స్పోలో అన్ని రకాల కంపెనీలకు చెందిన మోటారు సైకిళ్ళు కార్లు ప్రదర్శించారు. ఈ సంధర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ క్రియేటర్స్ ఈవెంట్ ఆర్గనైజేషన్‌చే ఆటో ఎక్స్పో విశేష స్పందన లభించిందని పేర్కొన్నారు. ఈటువంటి ఎక్సషోల వలన అన్ని రకాల మోడల్స్ ఒకే చోట హెుండా, మారుతీ, మహింద్రా, నిస్సాన్, టయోటా, కియా, ఎంజి హెక్టార్ కంపెనీలతో పాటు టూ వీలర్స్ నుంచి హెూండా, హీరో, ఎథర్, కెటిఎం, బజాజ్, బజాజ్ బిగ్‌వింగ్, యమహా వంటి కంపెనీల వాహనాలు ఈ ఆటో ఎక్స్పోలో ప్రదర్శించామని తెలిపారు. రాబోయే రోజుల్లో మా అర్గనేషన్ ధ్వార ఇంకా మంచి షోలు నిర్వహిస్తామని అని అన్నారు. ఎస్‌బిఐ, ఐసిఐసిఐ, యూనియన్ బ్యాంకులతో పాటు పలు ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల ప్రతినిధులు ప్రజలకు వారికి మంచి సూచనలు చేశారు. ఈ ఆటో ఎక్స్పోలో పాల్గొన్న వినియోగదారులకు వాహనాలు కొనుగోలులో ప్రత్యేక రాయితీ ఇచ్చినట్లు తెలిపారు. ఇలాంటి ఆటో ఎక్స్పోలు వలన దసరా పండుగ సందర్భంగా నూతన వాహనాలకు కొనుగోలుదారులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఆటో ఎక్స్పోలో పాల్గొన్న వినియోగదారులు షోరూమ్ లకు వచ్చి ప్రత్యేక రాయితీ పొందవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రియేటర్స్ ఈవెంట్ ముఖ్య సభ్యుడు పిఎస్ శివ కుమార్, ఎస్ బి మోటార్స్ అధినేత రాంకుమార్, రోటరీ క్లబ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ రాజమండ్రి ప్రెసిడెంట్ వెంకట్, రోటరీ క్లబ్ ప్రతినిధి తీగెల రాజా పాల్గొని కంపెనీ ప్రతినిధులను శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసారు.

మదర్ థెరీసా జన్మదిన వేడుకలను నిర్వహించిన

# జనసేన పార్టీ కార్యకర్త పైడిమళ్ల సతీష్



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** నేడు మదర్ థెరీసా పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ కార్యకర్త పైడిమళ్ల సతీష్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. రైతు బజారు దగ్గర ఉన్న మదర్ థెరీసా విగ్రహానికి పూల మాలలు వేసి పుట్టినరోజు వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా పైడిమళ్ల సతీష్ మాట్లాడుతూ మాల్కం ముగ్గేరిడ్జ చే రచింపబడిన సమ్ థింగ్ బ్యూటిఫుల్ ఫర్ గాడ్ (సొమెథింగ్ బ్యూటిఫుల్ ఫర్ గాడ్ ) అనే పుస్తకం, డాక్యుమెంటరీ ద్వారా 1970 ల నాటికి మానవతా వాదిగా, పేద ప్రజలు, నిస్సహాయుల అనుకూలురాలిగా అంతర్జాతీయ కీర్తి పొందింది. ఈమె తన మానవ సేవకు గాను 1979లో నోబెల్ శాంతి పురస్కారాన్ని, 1980లో భారతదేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్నను పొందింది. మదర్ థెరీసా మిషనరీస్ అఫ్ ఛారిటీ బాగా విస్తృతమై, ఆమె చనిపోయే నాటికి 123 దేశాలలో 610 సంఘాలను కలిగి, హెచ్ఐవి,.ఎయిడ్స్ కుష్టు, క్షయ వ్యాధిగ్రస్తులకు ధర్మశాలలను, గృహాలను, ఆహార కేంద్రాలను, బాలల, కుటుంబ సలహా కార్యక్రమాలను, అనాథ శరణాలయాలను, పాఠశాలలను స్థాపించింది.ఆమె అనేక మంది వ్యక్తులు, ప్రభుత్వాలు, సంస్థలచే ప్రశంసింపబడినప్పటికీ, అనేక రకాల విమర్శలను ఎదుర్కొన్నది. ఆమె తన కార్యక్రమాలలో భాగంగా మత మార్పిడులను ప్రోత్సహించడం, గర్భ స్రావం పట్ల తీవ్ర నిరోధకత, పేదరికం పట్ల మతపరమైన నమ్మకాలను కలిగి ఉండడం, మరణశయ్యపై ఉన్నవారికి క్రైస్తవ మతాన్ని ఇవ్వడం వంటి ఆరోపణలను క్రిస్టఫర్ హిచెన్స్, మిఖాయెల్ పరేంటి, అరూప్ ఛటర్జీ వంటి వ్యక్తులు, విశ్వ హిందూ పరిషత్ వంటి సంస్థలనుండి ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా ఈరోజు అటువంటి మదర్ థెరీసా పుట్టినరోజు వేడుకను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ముందు ముందు మదర్ థెరీసాను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కూటమి ప్రభుత్వం ఎన్డిఏ పార్టీ జనసేన నాయకుడు పైడిమళ్ల సతీష్అన్నారు.

# భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి ఏడాది శ్రావణ మాసంలో క్రిష్ణ పక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు శ్రీ కృష్ణ జన్మాష్టమి (గోకులాష్టమి) వేడుకలను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ మతం సమాజం భక్తులు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుపుకుంటున్నారు. ఈ పవిత్రమైన రోజున శ్రీ కృష్ణాష్టమి ప్రాముఖ్యత, కన్నయ్య లీలల గురించి ఆసక్తికరమైన విషయాలను శ్రవణానంద కరంగా భక్తులకు వివరిస్తారు. పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం వ్యాప్తంగా కృష్ణాలయాల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అన్నవరం రత్నగిరి వాసుడైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి సన్నిధిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను రామాలయం ప్రక్కనున్న కళావేదికకు వేద పండితుల మంత్రోచ్ఛరణ, మంగళ వాయిద్యాల నడుమ తోడుకొని వచ్చి, వెండి సింహాసనంపై ఆశీనులు చేసి, శ్రీ స్వామి అమ్మ వార్లకు విఘ్నేశ్వర పూజ, ప్రత్యేక పూజలు, అలాగే దేవస్థానం కార్యనిర్వ అణాధికారి రామచంద్ర మోహన్ దంపతులతో గోపూజను నిర్వహించారు. కత్తిపూడి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ఆవరణలోని శ్రీ వేణు మాధవ స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సుందరంగా అలంకరించిన వేదికపై స్వామి ఉత్సవ విగ్రహానికి వివిధ రకాల ఫల, పుష్పాలతో పూజలను నిర్వహించారు. పూజల్లో భాగంగా ఆలయ చైర్మన్ కేళంగి నూకరాజు ఆధ్వర్యంలో పురోహితులు వేమకోటి త్రినాథ్ శర్మ, సత్యనారాయణ శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య కేళంగి పేర్రాజు, నాగజ్యోతి దంపతులు, కేలంగి హరినాథ్, రఘువాణి దంపతులతో విఘ్నేశ్వర పూజ, శుద్ధి పుణ్యాహవాచనం, మండపారాధన, నవగ్రహారాధన, శ్రీ సూక్తం, పురుష సూక్తం, రుద్ర నమకం చమకం, అష్టోత్తర శతనామం, పంచామృతాభిషేకాలను చేసారు. అనంతరం మంత్ర పుష్ప నీరాజనం నిర్వహించారు. ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలు ధరింపజేసి, వివిధ జాతుల పుష్ప మాలలతో అలంకరించడంతో భక్తులకు స్వామి దేదీప్య మానంగా దర్శనమిచ్చారు. అనంతరం పలువురు చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలో వచ్చి స్వామిని దర్శించు కున్నారు. గ్రామస్తులు, భక్తులు భారీ సంఖ్యలో స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. శంఖవరం యాదవ కాలనీ శ్రీకృష్ణాలయంలో శ్రీ గోపాల కృష్ణ యాదవ యుజన సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకను నిర్వహించారు. మధ్యాహ్నం స్వామి కళ్యాణం, కోలాటం, మేళతాళాలు, బాణాసంచా కాల్పులతో గ్రామోత్సవం, సాయంత్రం ఉట్టుకొట్టుడు ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పూర్వపు ఉభయగోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షులు వెన్నా శివ, శంఖవరం వైఎస్. ఎంపీపీ. గాబు కృష్ణ, కత్తిపూడి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గాబు గంగాధర్, కత్తిపూడి ఎంపీటీసీ. సభ్యులు జీలకర విష్ణు, రత్నగిరి వేద పండితులు, ఆలయ అర్చకులు, రుత్వికులు కళ్యాణ బ్రహ్మ చామర్తి కన్నబాబు, నాగాభట్ల రవి శర్మ, దేవస్థానం ఆలయ ఏఈఓ దామెర వెంకట కృష్ణారావు, శంఖవరం జనసేన గ్రామ పార్టీ సంఘం అధ్యక్షుడు మేకల కృష్ణ, శంఖవరం ఫైనాన్షియల్ అడ్వైజర్ ఇసరపు వరప్రసాద్, పాత్రికేయులు రేలంగి దొరబాబు, నక్కా నాగేశ్వరరావు, పర్వత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం రూరల్ డివిజన్ నూతన కార్యదర్శిగా కందికట్ల సురేష్




**రాజానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ ఎస్ ఈ బి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్టర్డ్ నెం.1589/92) రాజమహేంద్రవరం రూరల్ డివిజన్ సర్వసభ్య సమావేశం రాజానగరం సెక్షన్ ఆఫీస్ ఆవరణలో సోమవారం డివిజన్ అధ్యక్షులు ఎన్. సత్యన్నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాజమహేంద్రవరం రూరల్ డివిజన్ నూతన కార్యదర్శిగా కందికట్ల సురేష్ (సీనియర్ అసిస్టెంట్)డివిజన్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యదర్శి గా ఎన్నుకొన్న సందర్భంగా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుస్తూ, అసోసియేషన్ సభ్యుల సంక్షేమం కోసం నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తానని సభనుద్దేశించి సమావేశంలో సురేష్ మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఈపీడీసీఎల్ కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.జె.సుధాకర్, జిల్లా అడ్వైజర్ డి.రామకృష్ణ,జిల్లా అధ్యక్షులు వి. కాంతారావు, జిల్లా కార్యదర్శి జి.రాజేంద్రప్రసాద్, డివిజన్ గౌరవ అధ్యక్షులు తుమ్మల తాతారావు, డివిజన్ సభ్యులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్రలో

# మధర్ థెరిస్సా జయంతి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** లయన్స్ క్లబ్ రాజమండ్రి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం స్థానిక లాలచెరువు స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం మధర్ థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత ఆశ్రమం లో ఉన్న మధర్ థెరిస్సా విగ్రహానికి లయన్స్ క్లబ్ రాజమండ్రి అధ్యక్షుల ఎన్ వి ఎస్ ఎస్ ఆర్ గుప్తా,పూర్వపు గవర్నర్ గ్రంధి వేంకటేశ్వరరావు, స్వర్ణాంధ్ర నిర్వాహకులు రాంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గ్రంధి వేంకటేశ్వరరావు మాట్లాడుతూ మధర్ థెరిస్సా బాటలో నిరంతర సేవలు అందిస్తున్న రాంబాబు లయన్స్ క్లబ్ సభ్యులు కావడం గర్వంగా ఉందన్నారు.ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ సభ్యులు వి కుమార స్వామి,బుచ్చిరాజు,లక్ష్మీ వసంతలు పాల్గొన్నారు. వృద్ధులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు.

బర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** బర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం నందం గనిరాజు జంక్షన్ లో ఘనంగా నిర్వహించారు. ఫౌడేషన్ నిర్వాహకురాలు,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకురాలు బర్ల సీతారత్నం గత నాలుగేళ్లు గా ఇక్కడ కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా చేస్తున్నారు.దీనిలో భాగంగా ఈ ఏడాది కూడా ఉత్సవాలు ఘనంగా ప్రారం భమయ్యాయి. ప్రారంభ వేడుకల్లో నగర ప్రముఖులు డాక్టర్ అనసూరి పద్మలత,నక్కెళ్ళ బాబురావు,కె.కె.సంజీవరావు, పలువురు యాదవ సంఘం పెద్దలు హాజరయ్యారు.ఈ సందర్భంగా బర్ల సీతారత్నం మాట్లాడుతూ శ్రీకృష్ణుడి లీలలు ఎన్నిసార్లు విన్నా చూసినా మనసుకు అనిర్వచనీయమైన అనుభూతి, ఆనందం కలుగుతుందన్నారు. లోకమంతా కృష్ణం వందే జగద్గురుమ్ అని పరవశంతో పులకించి పోతోందని పేర్కొన్నారు.

హీరో రవితేజ కోసం అభిమానుల

# ప్రత్యేక పూజలు

**రవితేజ కోలుకుంటున్నారు**

**రవితేజ ఫ్యాన్స్ అద్యక్షుడు డాన్ శీను**




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** షూటింగ్ లో జరిగిన ప్రమాదంలో గాయపడిన హీరో రవితేజ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ రాజమండ్రి సిటీ రవితేజ ఫాన్స్ అధ్యక్షులు డాన్ శీను ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి గుడిలో రవితేజ పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాన్ శీను మాట్లాడుతూ మాఅభిమాన హీరో రవితేజకి జరిగిన చిన్న ప్రమాదాన్ని సోషల్ మీడియాలో అతనికి పెద్ద ప్రమాదం జరిగిందని ఇక కోలుకోలేరు అంటూ వచ్చిన వార్తలని ఖండి స్తున్నామన్నారు. ప్రమాదం అనంతరం ఒక సాధారణ సర్జరీ తో కోలుకున్నారని, ఆయన త్వరలోనే షూటింగ్లో పాల్గొని మళ్లీ మంచి విజయాలు మనకు అందిస్తారని తెలియజేశారు. సోషల్ మీడియాలో వచ్చే దుష్ప్రచారం నమ్మొద్దని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న సీటీఆర్ఐ బాసి,రాజమండ్రి ప్రభాస్ ఫ్యాన్స్ సిటీ ప్రెసిడెంట్ వై.దేవిప్రసాద్ మాట్లాడుతూ అందరి హీరోల అభిమానులని కలుపుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డాన్ శీనుకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ అభిమాని గుణ్ణం శ్యాంసుందర్,సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు సేవాసమితి అధ్యక్షులు తనూజ్, గోపీచంద్ రాజమండ్రి ప్రెసిడెంట్ శ్యామ్, రాజమండ్రి సిటీ మహేష్ బాబు ఫ్యాన్స్ వైస్ ప్రెసిడెంట్ చందు, ఇతర హీరో అభిమానుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణంలో పలువురికి
# ఎమ్మెల్యే వేగుళ్ళ పరామర్శ



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** పట్టణం లో ఇటీవల మరణించిన 6వ వార్డులో కాశిన వీర్రాజు ,8వ వార్డులో మత్స సత్యనారాయణ,17వ వార్డులో వర్రే పట్టాభి, 25వ వార్డులో బొత్స రత్నం వారి కుటుంబ సభ్యులను శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పరమశించారు , ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలలో ఎమ్మెల్యే వెంట మందపల్లి చంద్రశేఖర్ బడుగు రత్నంరాజు, ధూళి జయరాజు, ముమ్మిడివరపు నారాయణ, మచ్చ నాగు,యలమంచిలి శ్రీనివాస్,వేగుళ్ళ రామ్మోహన,కుమార్ కాశిన కాశీ,కురశాల సత్యనారాయణ,అల్లక శ్రీను,పిల్లా గణపతిరావు, ఆకుల ఈశ్వరరావు, సంగుల దొరబాబు, వలిజాని తదితర్లు ఉన్నారు.

# ఉత్తమ సేవా అవార్డు గ్రహీతకు వన్నెచింతలపూడి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సత్కారం



**అమలాపురం రూరల్- విశ్వ వాయిస్ :**
స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మంత్రి చేతుల మీదగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న అమలాపురం పట్టణం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల పిఈటీ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న పరమట విష్ణు ప్రసాద్ ను తన స్వగ్రామమైన అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ నక్కా రాజా రత్న నాగ వాణి అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వన్నె చింతలపూడి గ్రామానికి ఎంతోమంది ఉన్నతమైన స్థాయికి చేరారని అదే రీతిలో వన్నెచింతలపూడి గ్రామానికి చెందిన విష్ణు ప్రసాద్ కు అవార్డు రావడం వన్నె చింతలపూడి గ్రామానికి గర్వకారణం అని పలువురు ప్రశంసల వర్షం కురిపించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్కా రాజా రత్న నాగ వాణి కృష్ణ,ఎంపీటీసీ పరమట నాగమణి, అగ్రికల్చర్ డైరెక్టర్ పరమట గంగా బుజ్జి బాబు,మాజీ సర్పంచ్ పరమట మోహన్ కుమార్ ,జంపన రఘు రాజు,పరమట చిట్టిబాబు కుంచె వెంకటేష్,పరమట సురేష్, మొర్త రంగారావు, కందేరి సంజీవయ్య, వెంకటరమణ,పరమట భీమ మహేష్, వస్కా సత్యానందం, నక్కా రాజాబాబు, కందేరి చిట్టిబాబు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రి మహిళా కళాశాలలో మదర్ తెరిసా 114వ జయంతి ఘన నివాళి

### మదర్ తెరిసా లాగ సేవా గుణం కలిగి ఉండాలి
### డాక్టర్ టి.కే విశ్వేశ్వర్ రెడ్డి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
సోమవారం ఉదయం రాజమహేంద్రవరంలోని గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న రాజమహేంద్రి మహిళా జూనియర్,డిగ్రీ మరియు పీ.జీ కళాశాలలో మదర్ తెరిసా 114వ జయంతిని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి మరియు ప్రిన్సిపాల్ తేతలి సౌందర్య మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించినారు.ఈ సందర్భంగా డాక్టర్ టి.కే. విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మదర్ తెరిసా లాగా సేవాగుణం కలిగి ఉండాలని సేవా తర్పరులుగా మారాలని ముఖ్యంగా విద్యార్థి దశ నుండే సేవ గుణం అలవర్చుకోవాలని చెబుతూ ఎన్.ఎస్.ఎస్. వంటి జాతీయ సేవా పథకంలో జాయిన్ అయితే ఇటువంటి సేవా భావం కలిగిన గుణాలు బాగా అలవాటు అవుతాయని అన్నారు. మదర్ తెరిసా ప్రపంచ దేశాలలో చేసిన సేవకు గుర్తింపుగా వారికి సేవాభావంలోనే నోబుల్ బహుమతి పొందారని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ తేతలి సత్య సౌందర్య మదర్ తెరిసా ని స్మరించుకుంటూ మాట్లాడుతూ మదర్ తెరిసా వలన భారతదేశానికి ప్రపంచ దేశాలలో మంచి గుర్తింపు వచ్చిందని అది సేవా భావంతోనే వచ్చిందని అందువలన ప్రతి విద్యార్థి సేవాభావం అలవర్చుకొని వారి వారి జీవితంలో పేదవారికి, రోగులకు, అందులకు, వికలాంగులకు తగిన విధంగా సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. పి.ఓ.లు డి. వీర వెంకట్రావు, ఎం.కే.ఎస్. ప్రసాద్, ఎన్.ఎస్.ఎస్. క్లర్క్ కె. సుధారాణి, లైబ్రేరియన్ విజయవేణి, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యాటక హబ్‌గా పిచ్చుకలంక

### పిచ్చుకలంకలో హెూటల్స్, రిసార్ట్ష్ తదితర అభివృద్ధి
### పరిశీలించిన ఒబెరాయ్ గ్రూప్స్ వైస్ ప్రెసిడెంట్, ప్రతినిధులు
### పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్,ఎమ్మెల్యేలు బండారు, గోరంట్ల



**కొత్తపేట ఆత్రేయపురం, విశ్వంవాయిస్ న్యూస్** ఉభయగోదావరి జిల్లాల వాసుల కల అయిన పిచ్చుకలంక పర్యాటక అభివృద్ధి సాకారం అయ్యేలా కూటమి ప్రభుత్వం తగిన అభివృద్ధి పనులు చేపడుతుందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావులు వ్యాఖ్యానించారు. ముంబై కి చెందిన ఓబెరాయ్ గ్రూప్స్ ప్రతినిధులు తమ పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరుస్తూ పిచ్చుక లంక ప్రాంతాన్ని సోమవారం పరిశీలించారు. పర్యాటకంగా అభివృద్ధి చెందడానికి ఈ ప్రాంతం అత్యంత అనువైనదని వారు అభిప్రాయ పడ్డారు. నాలుగు దశాబ్దాలుగా ఓబెరాయ్ గ్రూప్స్ అభివృద్ధికి బాటలు వేసిన వైస్ ప్రెసిడెంట్ శంకర్ జి,ప్రముఖ ఆర్కిటెక్ట్ వినోద్ గోస్వామి తో కూడిన త్రిసభ్య బృందం ఈ ప్రాంతాన్ని పరిశీలించడానికి వచ్చిందని కందుల దుర్గేష్ మీడియా ప్రతినిధులకు తెలిపారు. పిచ్చుకలంక అభివృద్ధిపై ఇప్పటికే ఒబెరాయ్ గ్రూప్స్ ముఖ్యమంత్రిని, పర్యాటక శాఖ మంత్రి అయిన తనను కలిసి పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపడం జరిగిందన్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో ద్రాక్షారామ, అన్నవరం, వాడపల్లిఅంతర్వేది వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలతో పాటు కోరంగి అభయారణ్యం హెూప్ ఐలాండ్ వంటి పర్యాటక ప్రదేశాలు సైతం ఉన్నాయని పిచ్చుకలంక లో హెూటల్స్, రిసార్ట్ష్ తదితర అభివృద్ధి వల్ల సెంట్రిక్ పాయింట్‌గా ఈ ప్రదేశం ఉండి మొత్తం ఉభయగోదావరి జిల్లాలకు ఉపయోగపడుతుందన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాలకు సెంటర్ పాయింట్ అయిన రాజమహేంద్రవరానికి అత్యంత సమీపంలో ఉన్న పిచ్చుకలంక అభివృద్ధి వల్ల పర్యాటకంగా గోదావరి తీరం దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షిస్తుందన్నారు.హెూటల్స్, వాటర్ స్పోర్ట్స్,పర్యాటక విల్లాలు నిర్మించడానికి ఇది అత్యంత అనువైన ప్రదేశం అన్నారు. సరైన సదుపాయాలు లేక గోదావరి జిల్లాల పర్యాటకులతో సహా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పర్యాటకులంతా కేరళ,కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు వెళ్తున్నారని పిచ్చుకలంక ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడం వల్ల మన ప్రాంత పర్యాటకులతో పాటు వివిధ రాష్ట్రాల పర్యాటకులను సైతం ఈ ప్రాంతం వైపు ఆకర్షించవచ్చని అభిప్రాయపడ్డారు.వచ్చే గోదావరి పుష్కరాల కల్లా ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి పరచడం వల్ల పుష్కరాలకు కోట్లాదిమందిగా తరలివచ్చే పర్యాటకులతో పాటుగా ప్రభుత్వానికి, స్థానికులకు ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. పిచ్చుకలంక అభివృద్ధి స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంచుతుందని ఆయన అన్నారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, జిల్లా తెదేపా అబ్జర్వర్ వాసిరెడ్డి రాంబాబు,కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, ప్రభుత్వ అధికారులు అంతా కలిసి ఒబెరాయ్ గ్రూప్స్ ప్రతినిధులకు దగ్గర ఉండి ఆయా పర్యాటక ప్రాంతాలను చూపించారు.ఆత్రేయపురం పూతరేకుల్ని రుచి చూపించి వాటి వైశిష్ట్యాన్ని తెలియజేశారు. ధవళేశ్వరం ఆనకట్ట తదితర ప్రాంతాలను దగ్గరుండి చూపించి,కాటన్ హయాంలో ఆనకట్ట నిర్మాణం తదనంతర ఈ ప్రాంత అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), కరుటూరి నరసింహారావు,ముళ్ళపూడి భాస్కరరావు, నరహరిశెట్టి సుబ్బలక్ష్మి, జల్లి కామేశ్వరరావు,కంఠంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల ఆరోగ్యమే దేశ అభివృద్ధి

### డా.జ్యోతి రెడ్డి, డా.హిప్నో పద్మా కమలాకర్



**ముషీరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** నేటి బాలలకి శారీరక, మానసిక ఆరోగ్యం అభివృద్ధికి చాలా ముఖ్యమని డా.జ్యోతిరెడ్డి అన్నారు. ఇది వారి భవిష్యత్తు ఆరోగ్యానికి పునాది వేస్తుందన్నారు.బాలికలు వ్యక్తిగత సుభ్రత పాటించాలని సూచించారు.ముషిరాబాద్ రెయిన్ బో హెూం ఆవరణలో డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్,నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం బాలికల ఆరోగ్యంపై అవగాహన సదస్సును నిర్వహించారు.గాంధీ హాస్పిటల్ డాక్టర్.జ్యోతి రెడ్డి మాట్లాడుతూ వ్యాధులపై అవగాహన పెంచుకొని ఎలా మెలగాలో తెలిపారు. పరిసరాలు పరిశుభ్రం ఉంచుకొని వ్యక్తిగత ఆరోగ్య సూత్రాలు పాటించి, పౌష్ట ఆహారం తిని వ్యాధులుకు దూరంగా ఉండాలని కోరారు. 10-19 ఏళ్ల మధ్య ఉన్న ప్రతి ఐదుగురు కౌమారదశలో ఉన్న బాలికలలో దాదాపు ముగ్గురు రక్తహీనతతో బాధపడుతున్నారని చెప్పారు. అనంతరం డా. జ్యోతి రెడ్డి బాలికలకు పరీక్షలు చేసి ఉచితంగా న్యూట్రిషన్ సప్లిమెంటరీ , మందులు అందజేశారు. నవభారత లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ అధ్యక్షతన ఆరోగ్య సదస్సును నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలపై అఘాయిత్యాలు మాత్రం ఆగడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఎవరి కోసమో ఎదురు చూడకుండా తమను తాము రక్షించుకునేందుకు వీలుగా ఉండాలని కోరారు. మనల్ని రక్షించే వైద్యులకు మనం రక్షణగా నిలబడదాం అని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పై నిర్వహించిన పోటీలో గెలిచిన ముగ్గురు బాలలకు వాచీలు, పోషకాహారం సంబంధించి క్లబ్ జోనల్ చైర్మన్ బి.వినయ్ 10,000 రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ జి.కృష్ణవేణి, జ్యోతి రాజా, రెయిన్ బో హెూం హెడ్ సదాలక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా మాతృమూర్తి మదర్ థెరిసా
# 114 జన్మదిన కార్యక్రమం

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాయవరంలో మదర్ థెరిస్సా 114వ జన్మదిన వేడుకలు మదర్ థెరిస్సా స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బ్లడ్ డోనర్స్ అధ్యక్షులు వెలగల ఫణి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మదర్ థెరిస్సా యుగోస్లేవియా దేశంలో పుట్టి ఎదుటివారిలో దేవుని చూస్తూ ఆపదలో ఉన్న వారిని,కష్టాల్లో ఉన్న వారిని,ఆదుకుని శాంతి దూతగా పేరొందారని , కుష్టు రోగుల గాయాలు కడిగి మన భారతదేశం తరఫున నోబెల్ పురస్కారం అందుకున్నారని తెలియజేశారు.యువత కూడా చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సేవాగుణాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. మదర్ థెరిసా జీవితం ఆదర్శంగా తీసుకోవాలని థెరిసా జీవితం కోసం మాట్లాడతు తండ్రి సేవాతత్వాన్ని పుణికిపుచ్చుకున్న మదర్ థెరిసా అనారోగ్యంతో ఆయన 1919 సంవత్సరంలో మరనించిగా,ఆయన పడిన బాధ చూసి తీవ్ర ఆవేదనకు గగురైన థెరిసా 12 ఏళ్ల వయస్సులోనే సేవకు అంకితమైనది.తన 18వ ఏట సిస్టర్స్ ఆఫ్ లోరెటో సంఘంలో చేరింది.ఆ సంస్థకు చెందిన కోల్‌కతాలోని స్కూల్‌కు 1937, మే 4న టీచర్‌గా వచ్చారు. కోల్‌కతాలోని మురికివాడల్లోని ప్రజల దయనీయ పరిస్థితిని చూసి చలిపోయిన ఆమె దీంతో ఉపాధ్యాయ ఉద్యోగానికి రాజీనామ చేసి మానవ సేవకు శ్రీకారం చుట్టారు. దాదాపు 45 ఏళ్లు ఎందరో అభాగ్యులు,పేదలు,రోగులకు సేవలందించారు.అనేక అనాథ శరణాలయాలు, ధర్మశాలలు, హెచ్ఐవీ, కుష్టు వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి స్వాంతన చేకూర్చారు. మదర్ థెరిసాకు 1951లో భారత పౌరసత్వం లభించింది.1979లో ఆమె సేవలకు గుర్తింపుగా అత్యున్నత పురస్కారం నోబెల్ శాంతి బహుమతి లభించింది. ఇక,భారత అత్యున్నత పౌర పురస్కారం 1980లో భారతరత్న ఆమెను వరించింది. థెరీసా సేవలు ఆసియా, ఐరోపా,ఆఫ్రికా,రోమ్, టాంజానియా,ఆస్ట్రియాలకు సైతం తన సేవలను విస్తరించారు. కేవలం నిరాశ్రయులకే కాకుండా వరద బాధితులకు, అంటురోగాలు సోకినవారికి, బాధితులు,శరణార్థులు, అంధులు,దివ్యాంగులు, వృద్ధులకు,మద్యపాన వ్యసనానికి బానిస



అయినవారికి సైతం థెరీసా సేవలందించారు.వీటితో పాటు 1982లో ఇజ్రాయిల్,పాలస్తీనా గెరిల్లాల పోరు మధ్య చిక్కుకున్న 37 మంది పిల్లలను థెరీసా కాపాడారు. 1997న మార్చి 13న మిషనరీస్ ఆఫ్ చారిటీ బాధ్యతల నుంచి తప్పుకున్నారు.అయితే అదే సంవత్సరం తీవ్ర అనారోగ్యంతో సెప్టెంబర్ 5న మరణించారు.ఆమెను ఇప్పటికీ బోర్డు అధినేతగా ఎన్నుకుంటూ ఆమె తమతోనే ఉందని చారిటీ సభ్యులు చాటిచెబుతున్నారు. ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న నినాదంతోనే విశ్వమాతగా పేరు గాంచిన మదర్ థెరీసాకు సెయింట్‌హుడ్ హెూదా కూడా దక్కింది.తమ మరణం తర్వాత కూడా కొన్ని అద్భుతాలను చేసేవారికి వాటికన్ సిటీ సెయింట్ హూ ప్రకటిస్తుంది.ఇలా ప్రకటించాలంటే కనీసం రెండు అద్భుతాలు జరగాలి అప్పుడే వారు దేవత స్థానాన్ని పొందుతారు.కడుపులో కణితితో బాధపడుతున్న ఓ బెంగాలీ గిరిజన మహిళను థెరిసా స్వస్థపరచడాన్ని ఆమె చేసిన మొదటి అద్భుతంగా 1998లో గుర్తించారు.అనంతరం మదర్ థెరిస్సా యూత్ సభ్యులు ప్రెసిడెంట్ చంద్రమళ్ళ సంజయ్ రాజు,వైస్ ప్రెసిడెంట్ దువ్వ చంద్రశేఖర్, కందుకూరి గంగరాజు,చంద్రమళ్ళ రాజు,పలివెల ప్రసాద్, గాథా మసేన్,చిన్నా తదితరులు వృద్ధులు వితంతువులకు పండ్లను అందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వరరావు,సర్పంచ్ చంద్రమళ్ళ రామకృష్ణ, లంక చందు, మందపల్లి నాగేశ్వరావు, చంద్రమళ్ళ యాకోబు, ముమ్మిడివరపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోరుకొండలో
# శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

### అలరించిన చిన్నారుల వేషధారణ



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్ :**
కోరుకొండ మండలంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. సోమవారం పశ్చిమ గోనగూడెం, నరసాపురం, రాఘవాపురం తదితర గ్రామాల్లో శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకృష్ణ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరుకొండ శిరిడి సాయి విద్యానికేతన్, షీలాది విద్యాలయాల్లో శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో శ్రీకృష్ణ భగవాన్ కి జై అంటూ నినాదాలు చేస్తూ కోరుకొండలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నృత్యాలు చేస్తూ పలువురుని అలరించారు. ఉట్టుకొట్టే సన్నివేశం, ఆధ్యాత్మిక గీతాలతో ఆ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో షీలాది కరస్పాండెంట్ గరగ పద్మావతి చంటి, ఉపాధ్యాయ సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.



## కోలాటం కళాకారులకు
# చీరలు పంపిణీ



**ధవలేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
ధవళేశ్వరం ఎర్రకొండ హైవే రామాలయం దేవాలయం దగ్గర జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని జనసేనపార్టీ ఎర్రకొండ అధ్యక్షుడు ముచ్చకర్ల అప్పారావు ఆధ్వర్యంలో కోలాటం కళాకరులకు చీరల పంపిణీ చేశారు. ధవళేశ్వరం జనసేన పార్టీ అధ్యక్షుడు అమ్మ ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని చీరల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సేవా కార్యక్రమాల్లో భాగంగా కళాకారులకు చీరలు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో లోకేష్, సాయి,ఆవాల శివ, ముచ్చకర్ల సిద్దు, రవి, వాన నారాయణ,నాయుడు, సోమిరెడ్డి నాయుడు, బండి అర్జున్ రావు, జనసేన పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ఫించన్ తప్పా పథకాలు నిల్

### సూపర్ సిక్స్ ఏమైంది...? డీసీసీ అధ్యక్షుడు కామన



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడం లో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు విమర్శించారు. మండపేట లోని కాంగ్రెస్ కార్యలయం లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చి మూడు నెలలు కావస్తున్నా కూటమి ప్రభుత్వం పించన్లు తప్పా ఇంకే పథకం అమలు చేయకపోవడం దారుణమని ఆరోపించారు. ఎన్నికలప్పుడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పి కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిందన్నారు. వచ్చి మూడు నెలలు అవుతున్నా ఉచిత ఆర్టీసీ , తల్లికి వందనం , నిరుద్యోగ భృతి , రైతులకు రాయితీ వంటి పథకాలు అమలు చేయలేదని దుయ్యబట్టారు. ప్రతి మహిళకు నెలకు రూ1500 లు, ఉచిత గ్యాస్ సిలెండర్ లు ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని నిలదీశారు. అతి ముఖ్యంగా 50 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు పింఛను అమలు చేస్తామని చెప్పి అది కూడా అమలు చేయలేదనీ ధ్వజమెత్తారు. ఇవన్నీ ఎప్పుడు అమలు చేస్తారో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానికంగా సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు.మండపేట ఏడిద రోడ్డు పై ప్రయాణం నరకప్రాయం గా మారిందన్నారు.ఈ రోడ్డు అధ్వాన్నంగా మారినా పట్టించుకోవడం లేదన్నారు. కనీసం గోతులైన పూడ్చాలని కోరారు. జొన్నాడ నుండి మండపేట వచ్చే రోడ్డు సైతం దారుణంగా తయారైందన్నారు. వీటన్నింటికి మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు.

## రావులపాలెంలో
# శ్రీకృష్ణాష్టమి పాల్గొన్న బండారు



**రావులపాలెం, విశ్వంవాయిస్ :** స్థానిక రావులపాలెం మండలం రావులపాలెం గ్రామంలో ఆదిలక్ష్మి నగర్ రెండో వీధి ఎదురుగా పిల్ల కాలువ గట్టు వద్ద శ్రీ కృష్ణాష్టమి తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలు శ్రీకృష్ణ యాదవ్ సంఘం రావులపాలెం వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కోలాటములు భజనలతో భారీ అన్న సంతర్పణ జరిపించిరి. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధులు కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు, కె వి సత్యనారాయణ రెడ్డి, ఆకుల రామకృష్ణ, సి ఆర్ సి అధ్యక్షులు తాడి నాగ మోహన్ రెడ్డి, విక్టరీ అధినేత ప్రముఖ పారిశ్రామికవేత్త గొలుగూరి వెంకటరెడ్డి, మహాదేవ ట్రేడర్స్ ఎం సూరిబాబు, లయన్ వెంకటరెడ్డి, డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం సంఘం ప్రెసిడెంట్ కానుబోయిన ధనరాజు యాదవ్ చేసిన సేవలకు సంఘం సభ్యులు పూలమాలవేసి శాలువాతో సత్కరించి అభినందించినారు..

## క్రీడలను అభివృద్ధి చేయాలన్నదే
# ముఖ్య ఉద్దేశ్యము



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** కోనసీమజిల్లా ఒలింపిక్ , క్రీడాభారతి అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో క్రీడలను అభివృద్ధి చేయాలనే ముఖ్య ఉద్దేశ్యముతో జిల్లాలో 30 ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసి క్రీడా పోటీలు నిర్వహించాలని నిర్ణయించామని కోనసీమ జిల్లా ఒలింపిక్, క్రీడాభారతి అసోసియేషన్ అధ్యక్షులు అల్లాడ శరత్ బాబు తెలిపారు. ఎంపిక చేసిన ఉన్నత పాఠశాలలయందు గల బాల, బాలికలు ,జూనియర్, సీనియర్స్ విభాగాలయందు రన్, జంపు, త్రో, స్పోర్ట్స్ ఈ వెంట్స్ పోటీలు నిర్వహింపచేసి విజేతలైన వారికి ప్రతీ ఉన్నత పాఠశాలలకు 36 సర్టిఫికేట్స్, 36 మెడల్స్ వంతున అందజేస్తామని శరత్ తెలిపారు. సుమారు 1000 మంది క్రీడాకారులను ఉత్తేజపరచి ప్రోత్సహించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే ముఖ్యోద్దేశ్యముతో ఈ క్రీడ " సంబరాలు" నిర్వహిస్తున్నామని శరత్ బాబు అన్నారు. విజేతలైన క్రీడాకారులకు ఈ నెల 29వతేది హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భముగా "నేషనల్ స్పోర్ట్సుడే" న బహుమతి ప్రధానం పాఠశాలల నందు జరుగుతుందన్నారు. అసోసియేషన్ కార్యదర్శులు డా? గోకరకొండ నాగేంద్ర, పప్పుల శ్రీరామచంద్రమూర్తి ట్రెజరర్, కల్వకొలను భుజంగవాణి, కల్వకొలను బాబు, అధ్యక్షులు రంకిరెడ్డి కాశీ విశ్వనాథం క్రీడ భారతి జోనల్ కన్వీనర్ జె.ఎన్.ఎల్. గోపాలకృష్ణ అసోసియేషన్ సభ్యుల చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని ఆర్గనైజింగ్ కార్యదర్శి పప్పుల శ్రీరామచంద్రమూర్తి తెలిపారు.

# ప్రాణం నిలబెట్టిన హరీష్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** ఆపద వస్తే ఆదుకునే వారిని దేవుడు అంట ఎప్పుడూ ఉంటుంది. ఆ దేవుడి రూపంలో కనిపించే రూపం రక్తదానం చేసే రక్త దాత. అర్ధరాత్రి సమయంలో భీమా శంకర్ అనే పేషెంట్ కి కిమ్స్ లో 13000 కి ప్లైట్ లెట్స్ పడిపోతే మన హరిష్ ప్లైట్ లెట్స్ఇచ్చి ప్రాణ దాత గా నిలిచి ఆదర్శంగా నిలిచాడు. ప్రస్తుత పరిస్థితులలో డెంగ్యూ చాల దారుణం గా విస్తరం వ్యాపిస్తుంది. ప్రజలు అప్రమత్తం గా ఉండాలి.ప్రభుత్వం కూడ పారిశుద్ధం పై దృష్టి పెట్టి దోమలు ని అరికట్టాలి అని కోరుకుంటూ ఆజాద్ పౌండేషన్ ద్వారా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఆజాద్ పౌండేషన్ అధ్యక్షులు ఆజాద్ నాగ సుధా కొండ తెలిపారు.

## ఆడ బిడ్డలకు రక్షణ కల్పించలేని
# పాలకులను పాతరెద్దాం

రండి కదలి రండి..

నేడు నేరగాళ్లను పెంచి పోషిస్తున్న వారే పాలకులుగా చలామణిగా ఉన్నారు

అక్రమాలను ప్రశ్నించినా , అందుకోసం పోరాడినా అక్రమ కేసులు, వేధింపులు యువతను బానిసలుగా మారుస్తున్నారు.కాదంటే హింసిస్తున్నారు

అఘాయిత్యానికి గురయ్యాకనో , అ దాడిలో చనిపోయాకనో మన పాలకులు స్పందిస్తున్నారు : మేడా శ్రీనివాస్ ఆవేదన



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రతి మహిళకు 100% భద్రత కల్పిస్తాం అందుకు మాకు దమ్ము నిజాయితీ వుంది. బిడ్డల భవిష్యత్ కోసం నిజాయితీగా ఓటు హక్కు వినియోగించుకునే దైర్యం మీకు వుందా ! అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సూటిగా అడిగారు. ఆడబిడ్డ జన్మిస్తే భారతదేశంలోనే పుట్టాలి,పెరగాలి అని ప్రపంచ దేశాలు అనుకుంటుంటే భారత్ పాలకులు మాత్రం భారతీయ మహిళకు భద్రత లేకుండా చేస్తున్నారు.పసిపిల్ల నుండి చివరకు వృద్దురాలి పై కూడా మానవ మృగాల వలే విరుచుకు పడుతు సామాజిక ఉన్మాదుల వలే బరితెగిస్తున్నారు. ఇలాంటి మానవ పశువులకు భారతదేశంలో నేటి ప్రస్తుత వ్యాపార, కార్పొరేట్ రాజకీయ పార్టిలు వెనుక నుండి అండగా నిలుస్తున్నారని , అఖండ భారతదేశంలో స్త్రీ మూర్తికి ఎంతో గౌరవ ప్రతిష్టలు ఆనాడు, నాడు వుండేవని,నేడు అందుకు భిన్నంగా రాక్షస కీచకులు , రావణాసురుడు సంతతికి చెందిన పాలకులు రాజ్య మేలుతున్నారని , మన అసెంబ్లీ , పార్లమెంట్ లో కేవలం 5% మాత్రమే పవిత్రులు ,సంఘ సేవకులు వున్నారని ,మన ఎన్నికల విధి , విధానాలు ప్రజాస్వామ్య బద్దంగా కాకుండా ,పశుస్వామ్యంగా నిర్వహిస్తు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ,మన చట్ట సభల్లోకి జాతీయ జెండాను గౌరవించని వారికి , భారత రాజ్యాంగం పట్ల గౌరవ బావం లేని వారికి , మహిళల పై అఘాయిత్యాలకు తెగబడే వారికి , అతి పెద్ద ఆర్ధిక నేరగాళ్లకు ,సంఘ విద్రోహులకు , ఎన్నికల నియమావాళికి భిన్నంగా వ్యవహరించే వ్యాపార, కార్పొరేట్, రాజకీయ పార్టీ లకు పూర్తి స్థాయిలో కొమ్ము కాస్తు సామాజిక భద్రతకు తూట్లు పొడుస్తున్నారని ,ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ప్రవర్తించే రాజకీయ పార్టీలను వేదిస్తు ప్రజాస్వామ్యాన్ని ప్రమాద కర పరిస్థితులకు దారి చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ డి.వి రమణ మూర్తి,దూడ్డే సురేష్,వర్ధనపు శరత్ కుమార్,దోషి నిషాంత్,దూడ్డే త్రినాద్,సుంకర వెంకట భాస్కర రంగారావు,అడపా శేషగిరి ,కేతా అప్పారావు ,జే ఈ. శ్రీయ,పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో
# పాల్గొన్న బత్తుల



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం, రఘుదేవపురం గ్రామంలో శ్రీ రాధా కృష్ణ స్వామి వారి ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో రాజానగరం నియోజకవర్గం జనసేన కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొని స్వామి వారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణంలోని మోడరన్ హైస్కూల్ నందు అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఆసాంతం చూపరులను ఆకట్టుకున్నాయి. బాలకృష్ణుడు గోపికల వేషధారణలో విద్యార్థులు అలరించారు. గుణ్ణం వీర్రాజు బృందం ప్రదర్శించిన కోలాటం ప్రదర్శన కార్యక్రమానికి హైలైట్ గా నిలిచింది.ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జి.వి.రావు మాట్లాడుతూ భారతదేశం కర్మభూమి అని,పుణ్యభూమి అని కొనియాడారు. ప్రపంచంలోనే అత్యుత్తమ గ్రంథం భగవద్గీతను సాక్షాత్తు శ్రీకృష్ణుడు బోధించడం భారతీయులందరికీ గర్వకారణం అని అన్నారు. అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థులకు భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పట్ల, ఆధ్యాత్మిక విషయాల పట్ల అవగాహన కలుగజేయుటకు శ్రీకృష్ణాష్టమి గొప్ప వేడుకని అన్నారు.కార్యక్రమంలో హెడ్మాస్టర్ ఎం.చిట్టిబాబు, మోడరన్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## లొల్ల లాకుల ఆధునీకరణపై
# దృష్టి సారించండి

కోనసీమ రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని లొల్లాలకుల ఆధునీకరణను వెంటనే చేపట్టాలి



**కొత్తపేట ఆత్రేయపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** ధవలేశ్వరం ఆనకట్ట పరిధిలో బొబ్బర్లంక వంతెనపై ఉన్న రహదారి పూర్తిగా పాడైపోయిందని ఆ రహదారిని కలెక్టర్ నిధులతో అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. అలాగే లొల్లలాకులు శిథిలావస్థకు గురైన అంశాన్ని కలెక్టర్ కు ఆయన వివరించారు. కోనసీమ రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని లొల్లలాకుల ఆధునీకరణను వెంటనే చేపట్టాలని గత శాసనసభ లో సభ దృష్టికి శాసనసభ్యులు తీసుకువెళ్లిన సంగతి తెలిసిందే. సోమవారం లొల్ల లాకుల దుస్థితిని కలెక్టర్ కు ఎమ్మెల్యే దగ్గరుండి చూపించారు. సుమారు రూ.75 కోట్ల అంచనా విలువతో ఈ లాకుల పునర్ని ర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని, లాకుల నిర్మాణం జరిగి 137 సంవత్సరాలు పూర్తయిపోవడంతో దాదాపు శిథిలావస్థకు చేరుకున్నాయని మూడు ప్రధాన కాలువల ద్వారా రెండు లక్షల ఎకరాలు సాగునీరు కోనసీమలోని ఐదు నియోజకవర్గాలకు ఈ లొల్ల లాకుల ద్వారానే అందుతుందని ఆయన కలెక్టర్ కు వివ రించారు. లొల్ల లాకులు, ర్యాలీ లాకులు ఆధునీకరణ అంశంపై దృష్టి సారించాలని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ను శాసన సభ్యులు బండారు సత్యానందరావు కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్, ముదునూరి వెంకటరాజు(గబ్బర్ సింగ్),కరుటూరి నరసింహారావు, ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.



# జక్కంపూడి రాజా నియాకం హర్షణీయం

మండల వైకాపా సీనియర్ నాయకులు గంగిశెట్టి రాజాకు అభినందనల వెల్లువ



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులుగా తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా నియామకం హర్షనీయమని రాజానగరం మండల వైకాపా సీనియర్ నాయకులు గంగిశెట్టి సోమేశ్వరావు తదితరులు అన్నారు.సోమవారం రాజమహేంద్రవరం ప్రకాష్ నగర్ కార్యాలయంలో రాజానగరం మండల నాయకులు జక్కంపూడి రాజాను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేస్తూ పూలమాలలు వేసి సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గంగిశెట్టి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం పని చేసే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, పార్టీ ఆవిర్భావం నుండి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకొని జక్కంపూడి రాజా నిలబడ్డారన్నారు. 3రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షునిగా జక్కంపూడి రాజాను నియమించి యువజన విభాగం బలోపేతానికి దోహదపడుతుందని, ఈ సందర్భంగా వైయస్సార్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాళం రోశయ్య, వేమగిరి కృష్ణ,పిల్లి లక్ష్మీనారాయణ,బోయిడి గణపతి,నూరుకుర్తి సూరిబాబు, కొప్పిశెట్టి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## కొడవలి కృష్ణాష్టమికి
# జ్యోతుల విరాళం




**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామం కృష్ణాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కృష్ణాలయ కమిటి ఆహ్వానం మేరకు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు కొడవలి గ్రామ జనసేన నాయకులు, జనసైనికులతో కలిసి ఉదయం 11 గంటలకు హాజరై శ్రీకృష్ణుని దర్శించు కున్నారు. దర్శనం అనంతరం జరిగిన అన్నదానలో పాల్గొని, అన్నదానం నిర్వహణకు ఆలయ కమిటికి రూ. 2,000 లను తన వంతు విరాళంగా జ్యోతుల శ్రీనివాసు అందించారు. ఈ కార్యక్రమంలో కొడవలి జనసేన నాయకులు నక్కా నారాయణమూర్తి, నక్కా బద్రి, మద్దాల రామకృష్ణ, మల్లిపాము కోటేశ్వర రావు, మచ్చ శీను, పిర్ల నాగార్జున, ముప్పనబోయిన స్వామి, కుక్కా కృష్ణ, రెడ్నం సూరిబాబు, ఎరికిరెడ్డి కృపానందం, ఎరికిరెడ్డి ప్రసాద్, తూము రవి, కొయ్యా శీను, కుక్కా కృష్ణ, మచ్చ బాబురావు, నక్కా ప్రకాష్, నక్కా వంశీ, సింహాద్రి, నక్కా సుమన్, నక్కా వెంకటేష్, కుక్క రామకృష్ణ, గంపల శీను, కుక్క చిన్నబాబు, నక్క శివ, తాటిపర్తి రామకృష్ణ, కొమ్మూరి కృష్ణ, తటవర్తి చక్రరావు పాల్గొన్నారు.

# అన్నదానం బృహత్తర కార్యక్రమం

జక్కంపూడి రామ్మోహన రావు ఫౌండేషన్ ద్వారా మానవీయ ఐక్య సేవా అసోసియేషన్ వృద్ధాశ్రమ పురోగతికి చేయూత

వృద్ధాశ్రమంలో చేపట్టిన అన్నదానం కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు జక్కంపూడి రాజా





**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** అన్ని దానాలలో కన్నా అన్నదానం చాలా గొప్పదని, వృద్దుల కడుపు నింపే ఒక బృహత్తర కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని తూర్పుగోదావరి జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు.సోమవారం ఉదయం రాజమండ్రి రూరల్ శాటిలైట్ సిటీ నందు మనవీయ ఐక్య సేవ అసోసియేషన్ ఆశ్రమం నందు తానేటి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ముఖ్య అతిథిగా పాల్గొని వృద్ధులకు ఆయన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ ఈ భూమి మీద నివసించే ప్రతి మనిషికి తన జీవితానికి ఒక అర్థం,పరమార్థం ఉండాలని కోరుకుంటారని,ఆ క్రమంలోనే ఒకరికి సహాయం చేయడం ద్వారా జీవితానికి అర్థం దొరుకుతుందని భావించే వ్యక్తులలో తానేటి శ్రీనివాస్ ఒకరన్నారు. ప్రతినిత్యం పదిమందికి ఉపయోగపడాలనే ఆలోచన ధోరణితో మాసా అనే సంస్థను శ్రీనివాస్ నెలకొల్పి ఎంతోమంది నిరాశయులైన వృద్ధులకు తమ వంతు సాయన్నీ అందిస్తున్నారన్నారు. నిత్యం సమాజంలో ఎన్నో సంస్థలు చూస్తున్నప్పటికీ ఈ వృద్ధాశ్రమ పరిస్థితిని చూస్తే మనస్సు చలిస్తుందని, జక్కంపూడి రామ్మోహన రావు ఫౌండేషన్ ద్వారా ఈ వృద్ధాశ్రమ అభివృద్ధికి కొంత ఆర్థిక సహాయం అందించి వృద్ధాశ్రమ పురోగతిలో భాగస్వాములవుతామన్నారు.ఆ భగవంతుడు కరుణాకటాక్షాలు శ్రీనివాస్ మీద ఉండాలని మరింత మందికి మంచి చేసే శక్తిని ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కాక,కోడి కోట, తలుపులు,దాసరి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 29న అరసం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) తూర్పుగోదావరి జిల్లా శాఖ మరియు రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు వ్యాహారిక భాష పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి, తెలుగు భాషా దినోత్సవం ఈ నెల 29వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు స్థానిక గోకవరం బస్టాండ్ సమీపంలోని రాజమహేంద్రి మహిళ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు అరసం తూ.గో.జిల్లా అధ్యక్షులు పడాల వీరభద్రరావు తెలియ జేశారు. ఈ సందర్భంగా జరిగే సభకు రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ టీ.కే. విశ్వేశ్వరరెడ్డి అధ్యక్షత వహిస్తారు. విశిష్ట అతిథులుగా కోనసీమ జిల్లా అరసం అధ్యక్షులు గండి స్వామి ప్రసాద్, అరసం తూ.గో.జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆర్. పృథ్వి, నన్నయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. తరపట్ల సత్యనారాయణ, ఎస్కేవిటీ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధిపతి డా. పి.వి.బి.సంజీవరావు, అరసం జిల్లా కార్యదర్శి డా.బిహెచ్.వి.రమాదేవి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా భట్రాజు సంఘం అధ్యక్షులు లోలభట్టు శ్రీనివాసరాజు హాజరవుతారు, కార్యక్రమాన్ని రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టీ.సత్య సౌందర్య నిర్వహిస్తారు. విభూతి బ్రదర్స్ అభ్యుదయ గేయాలు ఆలపిస్తారు.

# ఆండ్రియా సూపర్ హాట్ థై షో!



ఆండ్రియా జర్మేనియా టెంప్టింగ్ సెగలు గురించి చెప్పాల్సిన పనిలేదు. హాట్ ఫోటోలతో కాకలు రేపి కవ్విస్తుంది. ఈ మల్టీ ట్యాలెంటెడ్ గాళ్ల్ చెన్నై సోయగాలందరికంటా యమా స్పీడ్. తనకంటూ ప్రత్యేకమైన ఐడెంటీటినే క్రియేట్ చేసుకుంది. తన మార్క్ ఎలివేషన్స్ తో మతులు చెడగొడుతుంది. బికినీ అయినా టూపీసులైనా..బీచ్ అయినా...పూల్ సైడ్ అయినా మంటలు పుట్టించాల్సిందే. తాజాగా అమ్మడు నిప్పులు కుంపటిలో సూపర్ హాట్ థై షో ట్రీట్ షురూ చేసింది. ఇదిగో ఇక్కడిలా ఓవైపు తీవ్రమైన ఎండ దంచి కొడుతుంది. కింద బండరాయి మీద కూర్చుని నవ్వుతూ ఫోజులిచ్చింది. అమ్మడు జీన్స్ దుస్తుల్లో మరింత అందంగా కనిపిస్తుంది. వేడిమిని తట్టుకునేలా కళ్లకు సన్ గ్లాసెస్ ధరించింది. వెనుక వైపుగా చూసి నవ్వుతూ కెమెరాకి ఫోజులిచ్చింది. ఇదంతా ఒక వైపు..మరోవైపు తనలో సిసలైన వేడిని సైతం అంతే అందంగా ప్రొజెక్ట్ చేసింది. హిప్ నుంచి కాలి పాదం వరకూ స్కిన్ షోని ఓ రేంజ్ లో హైలైట్ చేసింది. అందులోనూ మండే వేడికి ఆ థైస్ కి సురుక్కుమన్నాదా? లేదా? అన్నది తెలియదు గానీ...ఆండ్రియా లోని థై బ్యూటీకి కుర్రాళ్ల గుండె మాత్రం జివ్వుమంది. అమ్మడు వెకేషన్ లో భాగంగా ఇలా జంగిల్ అద్వాల్ని ఆస్వాదిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ఆండ్రియా థై షో ట్రీట్ నెట్టింట చర్చకు దారి తీసింది. ఎవరి స్టైల్లో వారు కామెంట్లు గుప్పిస్తున్నారు. ఒక కోలీవుడ్ లో ఆండ్రియా జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎంత మంది భామలొచ్చినా పోటీతో సంబంధం లేకుండా కొత్త అవకాశాలు ఉండనే ఉంటున్నాయి. ఆ రకంగా అమ్మడు ఓ బ్రాండ్ గా ముద్ర వేసుకుంది. తన కోసమంటూ కొన్ని పాత్రల్ని దర్శకులే క్రియేట్ చేసేలా ఐడెంటిటీ వేసేసింది. ఈ మధ్య మళ్లీ లైవ్ పెర్ఫార్మెన్స్ లు కూడా మొదలు పెట్టింది. వాటి ద్వారానూ బాగానే సంపాదిస్తుంది.

సినీ వాయిస్ CINEMA

## మెగా మేనల్లుడు ఆన్ స్ట్రైక్..!



మెగా ఫ్యామిలీ నుంచి వచ్చిన వారిలో అతని తక్కువ టైంలోనే ఫ్యాన్స్ ని మెప్పించిన యాక్టర్ మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్. మొదటి సినిమా సెట్స్ మీదకు వెళ్లింది రేయ్ అయినా రిలీజైంది మాత్రం పిల్లా నువ్వు లేని జీవితం. ఆ సినిమాలోని సాయి తేజ్ ఎనర్జీ చూసే మెగా ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ఇక ఫ్యాన్స్ సపోర్ట్ తో వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు. మాస్ క్లాస్ అనే తేడా లేకుండా అన్ని వర్గాల ఆడియన్స్ ని అలరించేలా సాయి తేజ్ కథలు ఉంటాయి. ఐతే కెరీర్ మంచి జోరు మీద ఉన్న టైం లో యాక్సిడెంట్ వల్ల కాస్త వెనకపడ్డాడు. %కొద్దిపాటి గ్యాప్ తర్వాత విరూపాక్ష, బ్రో సినిమాలు చేసిన సాయి తేజ్ తన నెక్స్ట్ సినిమా కోసం మళ్లీ టైం తీసుకుంటున్నాడని అన్నారు. సంపత్ నందితో గాంజా శంకర్ సినిమా మొదలు పెట్టిన తేజ్ బడ్జెట్ ఇష్యూస్ వల్ల ఆ సినిమాను ఆపేయాల్సి వచ్చింది. ఇక లేటెస్ట్ గా రోహిత్ అనే కొత్త దర్శకుడితో ఈసారి భారీ ప్లాన్ తోనే వస్తున్నాడు సాయి తేజ్. హనుమాన్ నిర్మాత నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా పీరియాడికల్ స్టోరీగా వస్తుందని తెలుస్తుంది. తేజ్ కెరీర్ లో హయ్యెస్ట్ బడ్జెట్ తో ఈ సినిమా వస్తుందని టాక్. అంతేకాదు సినిమా కోసం సాయి ధరం తేజ్ లుక్ కూడా చాలా కొత్తగా ఉండబోతుందని అర్థమవుతుంది.

## రానా మూవీతో కేజీఎఫ్ లింక్..!



టాలీవుడ్ యంగ్ హీరో రానా ఆచి తూచి సినిమాలు చేస్తున్నాడు. ఈ మధ్య కాలంలో ఆయన నుంచి వచ్చిన సినిమాలు చాలా తక్కువ అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కొన్ని నెలల క్రితం తేజ దర్శకత్వంలో ఒక సినిమాను ప్రకటించిన రానా ఈ మధ్య కాలంలో దాని ఊసే ఎత్తడం లేదు. తేజ సినిమా విషయం పక్కన పెట్టిన రానా కొత్త దర్శకుడు కిషోర్ తో కలిసి ఒక సినిమాను చేసేందుకు రెడీ అవుతున్నాడు అనే వార్తలు వస్తున్నాయి. బాహుబలి సినిమాను నిర్మించిన ఆర్కా మీడియా వర్క్స్ సంస్థ నిర్మించబోతున్న ఈ సినిమాలో హీరోయిన్ గా కేజీఎఫ్ బ్యూటీ శ్రీనిధి శెట్టిని నటింపజేస్తున్నారు. కేజీఎఫ్ సినిమాతో పాన్ ఇండియా స్థాయి గుర్తింపు దక్కించుకున్న శ్రీనిధి శెట్టి కి లక్ కలిసి రాలేదు. కేజీఎఫ్ హిట్ ను ఆమె సద్వినియోగం చేసుకోవడంలో విఫలం అయ్యింది. ఆమె వేసిన తప్పటడుగులు ఆమె కెరీర్ లో మంచి సమయం మిస్ అయ్యేలా చేసిందని సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి కూడా కేజీఎఫ్ హీరోయిన్ అంటూ శ్రీనిధి శెట్టికి పాన్ ఇండియా ఇమేజ్ ఉంది. కనుక ఆమె కాస్త శ్రద్ధ పెట్టి సినిమాలను ఎంపిక చేసుకుంటే ఖచ్చితంగా సౌత్ లోనే కాకుండా అన్ని చోట్ల కూడా మంచి పేరు సొంతం చేసుకోవడంతో పాటు స్టార్ డమ్ దక్కే అవకాశాలు ఉన్నాయి.

## మరింత ఘాటుగా ఉర్ఫీ పాప..



తన ఫ్యాషన్ కు సంబంధించిన విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా ముందుకు సాగుతుందీ అందాల తార. బాలీవుడ్ అందాల తార మరియు బిగ్ బాస్ ఫేమ్ ఉర్ఫీ జావెద్, తన వినూత్న ఫ్యాషన్ ఎంపికలతో సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. తన ప్రత్యేకమైన డ్రెస్సింగ్ స్టైల్ తో పాటు, బోల్డ్ నెస్ తో ఫోటోలు మరియు వీడియోలను షేర్ చేస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తుంది. తన ఫ్యాషన్ కు సంబంధించిన విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా ముందుకు సాగుతుందీ అందాల తార. ఉర్ఫీ తన ప్రత్యేకమైన డ్రెస్సింగ్ స్టైల్ తో ఫ్యాషన్ ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. ఆమె ఎంచుకునే డ్రెస్సులు ప్రతి సారి కొత్తగా, ట్రెండీగా ఉంటాయి. ప్రతి సినిమా ఈవెంట్, టీవీ షో, అవార్డు ఫంక్షన్ లో ప్రత్యేకమైన డ్రెస్సులు వేసుకొని స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తుంది. కెమెరాల ఫోకస్ అంతా ఆమె డ్రెస్సింగ్ పైనే ఉంటుంది. ఆమె ఫ్యాషన్ సెన్స్ కి ఓ వర్గం ఫ్యాన్స్ పాజిటివ్ గా రియాక్ట్ అయితే మరికొందరు దారుణంగా ట్రోల్ చేస్తుంటారు. ఆ మధ్యలో ఒక ఈవెంట్ కు ఉర్ఫీ, బటర్ ఫ్లై డ్రెస్ వేసుకుని హాజరైంది. ఈ మ్యాజికల్ డ్రెస్ నెట్టింట వైరల్ అవ్వగా, స్టార్ హీరోయిన్ సమంత కూడా ఉర్ఫీని బ్యూటిఫుల్ అంటూ ఇన్ స్టా స్టోరీలో ప్రశంసించింది. తాజాగా ఉర్ఫీ మరోసారి తన మార్క్ డ్రెస్సింగ్ స్టైల్ తో ఆకట్టుకుంది. రెండు హిందీ అక్షరాల మాదిరిగా ఉన్న వాటితో ఎద అందాలను దాచేసింది. ఇక పింక్ కలర్ హెయిర్ స్టైల్ కూడా డిఫరెంట్ గా ఉంది. ఇక అమ్మడు తన అందాలను మరింత హైలైట్ చేస్తూ ఫోటోలు షేర్ చేసింది. %సూశ్రీంశీ =ఝుం% – 'కల్కి' చూడాలంటే థియేటర్‌కి వెళ్లాల్సిందే...! ఇక ఆ ఫోటోలకు పింక్ వెనమ్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. అలాగే అమ్మడు అప్పుడప్పుడు కొన్ని వీడియోలను కూడా షేర్ చేసింది. తన అందాలను ఒలకబోస్తూ, ఒక్కసారిగా నెట్టింట వైరల్ అయింది. నెటిజన్లు ఈ ఫోటోలకు ఓ రేంజ్ లో లైకులు, కామెంట్లు కురిపిస్తున్నారు. ఉర్ఫీ స్కిన్ షో వేరే లెవల్ లో ఉందని, ఫ్యాషన్ కు బ్రాండ్ అంబాసిడర్ అంటూ కొనియాడుతున్నారు.

## ఘనంగా గణపతి వీర రాఘవులు పుట్టినరోజు వేడుకలు

### రాఘవులు పుట్టినరోజు సందర్భంగా ఒకరోజు అన్న క్యాంటీన్



అంబాజీపేట, విశ్వంవాయిస్ న్యూస్ : కృషివల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్స్ కంపెనీ చైర్మన్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ టిడిపి నాయకులు గణపతి వీరరాఘవులు పుట్టిన రోజు సందర్భంగా సోమవారం తెదేపా నాయకులు, వీర రాఘవులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఒకరోజు అన్నా క్యాంటీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారా యణ, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మధుర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు . రాఘవులు చేత కేక్‌కట్ చేయించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అధిక సంఖ్యలో అభిమానులు తెలుగుదేశం నాయకులు పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అమలాపురం నియోజకవర్గం, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తెలుగుదేశం పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య సమకూర్చిన దుప్పట్లను పేదలకు పంపిణీ చేశారు.

# పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి

**అమలాపురం టౌన్ విశ్వంవాయిస్ న్యూస్ :** సహజ సిద్ధమైన ప్రకృతి, రమణీయ ప్రాంతంగా విరాజిల్లుతున్న పిచ్చుక లంక ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేం దుకు ప్రసిద్ధిగాంచిన ఒబరాయ్ గ్రూపు సభ్యు లు ముందుకు వచ్చి క్షేత్ర స్థాయి పరిశీలన చేయడం జరిగిందని రాష్ట్ర టూరి జం సినిమా ఆటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిధిలోని బొబ్బర్లంక పంచాయతీలోని పిచ్చుకలంక ప్రాంతాన్ని టూరిజం మంత్రివర్యులు శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి బండారు సత్యానంద రావు, ఒబరాయి సభ్యులు పర్యాటక అభివృద్ధి అధికారులు కలిసి క్షేత్రస్థాయి పరిశీలన ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ ఇప్పటికే గోదావరి పరివాహక ప్రాంతాలలో అంద మైన జలపాతాలు, మారే డుమిల్లి వంటి ఎకో టూరి జం పర్యావరణ హితమై న తీరప్రాంతాలు, పాపికొం డలు వంటి ఎత్తయిన పర్వత శ్రేణులు పర్యాట కులను ఇప్పటికే కను విందు చేస్తున్నాయన్నారు. ఒబరాయ్ గ్రూపు సభ్యులు ఈ మంచి టూరిజం పాలసీని చేపడతారని మంత్రి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఉభయగోదావరి జిల్లాల పరిధిలో ప్రముఖ దేవాలయాలు తోపాటుగా ధవలేశ్వరం అంతర్వేది సామర్లకోట, వంటి ప్రముఖ దేవాలయాలు కోనసీమ ప్రాంతంలో కేరళకు మించిన అందాలు, హోప్ ఐలాండ్ కాకినాడ బీచ్, కోరింగ మడఅడవులు వంటి పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని వీటన్నిటినీ కలుపుతూ రెండు మూడు రోజులు పాటు సంపూర్ణమైన సర్క్యూట్ గా టెంపుల్ మరియు పర్యాటక టూరిజం ప్యాకేజీ అమలు చేసే విధంగా అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. స్థానికంగా రిసార్ట్స్ అభివృద్ధి చేస్తే అటు గ్రూపుకు ఇటు ప్రభు త్వానికి లాభసాటిగా ఉంటుందన్నారు. తద్వారా పర్యాటక రంగాన్ని అభివృద్ధి ద్వారా ఆహ్లాదకర అనుభూతిని పర్యాటకులకు కల్పించే అవకాశం ఏర్పడుతుం దన్నారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే స్థాయిలో ఆసియా ఖండంలో రెండో స్థానంలో స్థానిక కడియపులంక నర్సరీలు పేరుగాంచాయని, కాలువలలోని గోదావరిలోనూ బోటు షికారు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో పాపికొండలు భద్రాచలం వంటి చారిత్రక, దర్శనీయ, ఆధ్యాత్మిక కేంద్రాలు ఉన్నాయన్నారు స్థానికంగా పర్యాటక రంగ అభివృద్ధికి అద్భుతమైన మరియు అనువైన అవకాశాలు ఉన్నాయని ఈ ప్రాంతాన్ని పర్యాట కంగా ఎంపిక చేసుకోవా లని గ్రూప్ సభ్యులకు మంత్రి వర్యులు విన్నవిం చారు. పర్యాటక రంగ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తాను పూర్తి సహాయ

### పరిశీలనలో జిల్లా కలెక్టర్



సహకారాలు అందించడం జరుగుతుం దని గ్రూప్ సభ్యులకు మంత్రివర్యులు భరోసా ఇచ్చారు. నూటికి నూరు శాతం రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందుతుంద న్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పలుచోట్ల ఈ గ్రూపు రిసార్ట్స్ నిర్మాణా నికి సంకల్పించడం అభినందనీయమన్నారు స్థానికంగా ఉన్న అవకాశాలపై సంపూర్ణమైన అవగాహనను సభ్యులకు కల్పించడం జరిగిందన్నా రు. కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ పిచ్చుక లంక ప్రాంతంలో ఉత్తర వైపుగా ఉన్న 56 ఎకరాలు స్థలాన్ని పర్యా టకంగా అభివృద్ధికి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. గ్రూప్ సభ్యులు ఎయిర్పోర్ట్ నుండి ఎన్ని మార్గాల ద్వారా స్థానికంగా చేరుకోవచ్చు అదేవిధంగా విజయవాడ విశాఖపట్నం నగరాల నుండి చేరుకోవ డానికి గల మార్గాలు సమయాలపై అధికారులు అడిగి తెలుసుకున్నార న్నారు. అధికారులు గ్రూప్ సభ్యులు కోరిన సమా చారాన్ని సంపూర్ణంగా విపులంగా వివరిస్తూ వ్రాతపతులను సమర్పిం చారన్నారు. అదేవిధంగా ఛాయాచిత్ర ప్రదర్శన మ్యాపులు ద్వారా సభ్యులకు ఈ ప్రాంత భౌగోళిక స్థితిగ తులు వరద సమ యాలలో ఏ స్థాయిలో వరద ప్రవహి స్తుంది అన్న అంశాలపై కూడా అవగా హన పెంపొం దించారన్నారు. స్థానిక శాసనస భ్యులు బండారు సత్యానందరావు మాట్లాడుతూ పిచ్చుక లంక ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిది ద్దేందుకు గ్రూప్ సభ్యులు క్షేత్ర పరిశీల నకురావడం అభినందనీ యమన్నారు పర్యాటక హబ్ ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దేం దుకు అవకాశాలు నిండుగా ఉన్నాయని తెలిపారు. ఔషధ మొక్కలు పెంపకానికి ఈ ప్రాంతం ఎంతో అనువైనదని అదేవిధంగా ఆహ్లాదకర వాతావరణం లో బోటి షికారు నిర్వహించడానికి అనువుగా ఉంటుంద న్నారు. కేరళకు మించిన అందాలు కోనసీమలో ఉన్నాయని తెలిపారు. మంచి ఎంటర్టైన్మెంట్ అవకాశం స్థానిక ప్రజానీకానికి పిచ్చుకలంక ప్రాంత అభివృద్ధి ద్వారా లభించనున్నదన్నారు అన్ని అవకాశాలను మేళవిం చి మంచి టూరిజం ప్యాకేజీ ను తీసుకురావాలని ఆయన గ్రూప్ సభ్యులకు విన్నవిం చారు. శాసనస భ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ పర్యాటక రంగ అభివృద్ధి మూలంగా స్థానికంగా ఉన్న యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడ నున్నాయన్నారు పిచ్చుక లంక సుందరమైన ప్రాంతమని తెలిపారు. రాజమహేంద్రవరంలో హేవలాకు బ్రిడ్జిని పర్యాటక ప్రాంతంగా చర్యలు చేప ట్టామని తెలిపారు. కేదార్లంక ప్రాంతం బోట్ షికారుకు అనువైనద న్నారు. ఈ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా వివిధ రకాల శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు అనువుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. మరోపక్క రిసార్ట్స్ ఏర్పాటు చేసి కడియపు లంక నర్సరీల ప్రభావాన్ని చాటి చెప్పే విధంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అవకా శాలు ఉన్నాయన్నారు ప్రాచీన దేవాలయాల సంస్కృతీ సంప్రదాయాలు, చారిత్రక ప్రాముఖ్యం కలిగిన పుణ్య క్షేత్రాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకోవడం జరుగుతో%శీ%దన్నారు. మానవ సమాజం సాంఘికంగా సాంస్కృతికంగా, ఆర్థికంగా సాధించిన ప్రగతికి తోడ్పాటునందించిన రంగాల్లో పర్యాటకం ఒక టన్నారు. రవాణా రంగం తో పాటుగా ఉపాధి అవకాశాలు కల్పనలో పర్యాటక రంగం అధిక ప్రాధాన్య త కలిగి ఉంద న్నారు. పర్యాటక కేంద్రాల అభివృద్ధికి సమగ్ర జిల్లా ప్రణాళికల రూపకల్పన చేసి అమలు చేస్తుందని వాటిలో పిచ్చుకలంక పర్యాటక కేంద్రం ఒకటన్నారు. ప్రాచుర్యం పొందిన పర్యాటక కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పించటం ద్వారా ఆయా ప్రాంతాలు ఎక్కువ పర్యాటకులను ఆకర్షించేలా చేయటంపై ప్రభుత్వం దృష్టిసారిం చిందన్నారు. నిర్మాణాత్మక మార్పు ద్వారా ఆధునిక ఆర్థిక వృద్ధి జరగాలంటే పర్యాటక రంగాన్ని ఒక సాధనంగా ఉపయోగ పడుతుందన్నారు. అదేవిధంగా ఉపాధికల్పన పెరుగుదలతో పాటు సుస్థిర మానవాభివృద్ధి సాధనకు పర్యాటక రంగం దోహదపడుతుందన్నారు పర్యాటక ప్రాజెక్టుల వల్ల పర్యాటక రంగ అభివృద్ధితోపాటుగా ఇతర ఉత్పాదక కార్యకలాపాల అభివృద్ధికి అవకాశాలు మెరుగవుతా యన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మరియు శాసనసభ్యులు బండారు సత్యానందరావు లొల్ల లాకుల స్థితిగ తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఓబరాయి గ్రూపు వైస్ చైర్మన్ ఆర్ శంకర్ నవీన్ గోస్వామి తినేజ, పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు వి స్వామి నాయుడు జిల్లా పర్యాటక అభివృద్ధికారి పి. వెంకటాచలం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిఎస్‌విపి సత్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com